స్థాపితము 1926 రిజిష్టర్ నెం. ఎ-92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 16 సంచిక 137 * హైదరాబాద్ 25-5-1963 శనివారము * 4 పేజీలు 7 నయాపైసలు

ఇరాక్‌కు బ్రిటన్ ఆయుధ సప్లయి

లండన్, మే 24

ఇరాక్ ప్రభుత్వానికి ఆయుధాలు సప్లయి చేయడానికి సిద్ధాంతరీత్యా బ్రిటన్ ఆమోదించింది. ఇదివరలో బ్రిటన్ నుండి ఆయుధాలు ఇరాకుకు సప్లయి అవుతూ ఉండేవట. బ్రిటన్‌లో శిక్షణకు 50 మంది ఇరాక్ వైమానికులను పంపుతున్నట్లు బాగ్దాద్‌లో కూడా నేడు ఇరాక్ ప్రభుత్వం ప్రకటించింది. ఇరాక్ విప్లవకారులు ధ్వంసంచేసిన రష్యా మిగ్ విమానాల స్థానే బ్రిటిష్ హంటర్ విమానాల్ని కోరుతున్నారట.

వేలం అమ్మకం

ఉస్మాన్‌గంజ్ వద్ద ఎస్.ఎల్.ఆర్ హైస్కూల్ పక్కన ఫిగంజ్, స్కూల్ రోడింగ్ దాటుకు కొంతభాగం నెం: 5-3-964 తూర్పువైపున చిన్న ఇల్లు వెంటనే స్వాధీనమునకు గలది 26-5-1963 ఆదివారం ఉ॥ 10-0 గం॥ నుదిసేలంలో అమ్మబడును. పైన పేర్కొనబడిన ఇల్లు ప్రస్తుతం శ్రీ యాదగిరి వెంటయ్య రు. 10,000/- కు అమ్మకపు షరతు రిజిస్ట్రేషన్ పున్నది. అట్టి రిజిస్ట్రేషన్‌లోపు సరిగ్గా చించి విడిపించబడును.

కమర్ అండ్ కంపెనీ, అక్షనీర్స్
హరిపాలి, 23-2-540.

రెండు విద్యుత్పథకాలకై 2 కోట్ల డాలర్ల ఋణాలభ్ధి

50 ఏళ్లలో చెల్లించేట్లు 'ఇడా' నుండి కేంద్రానికి వడ్డీ లేకుండా సహాయం

20 సంవత్సరాల్లో చెల్లించేషరతుపై 4 న్నరశాతం వడీకి ఆంధ్రప్రదేశ్‌కు కేటాయింపు

న్యూఢిల్లీ, మే 24

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి అభివృద్ధి పథకాల నిమిత్తం ప్రపంచ బ్యాంకు అనుబంధ సంస్థ అగు అంతర్జాతీయాభివృద్ధి సంఘం 2 కోట్ల డాలర్ల పరపతి సౌకర్యాన్ని భారతదేశానికి అందజేస్తూ ప్రకటన చేసింది. కొత్తగూడెంలో 120 వేల కిలోవాట్ విద్యుదుత్పాదక కేంద్రం నిర్మాణానికి, చల్లబరిచే నీటి సప్లయికి రిజర్వాయరు ఏర్పాటుకు, విద్యుత్ కేంద్రం నుండి 150 మైళ్ళ ట్రాన్స్‌మిషన్ లైను వేయడానికి అయ్యే మొత్తం ఖర్చులో సగం వరకూ అంతర్జాతీయాభివృద్ధి సంఘం సహాయంద్వారా లభిస్తుంది.

మూడో పంచవర్షిక కాలములో విద్యుదుత్పాదనను 880 వేలకిలోవాట్ల శక్తికి పెంచడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తలపెట్టిన పథకాలలో కొత్తగూడెం విద్యుత్పథకం ఒకటి. 1966 నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రపు విద్యుదవసరాలు 5 లక్షల కిలోవాట్లవరకూ ఉండగలవని అంచనా వేయబడింది. ఈ అధిక విద్యుదవసరాలన్నిట్నీ కొత్తగూడెం విద్యుత్కేంద్రాన్ని రెండోదశలో రెట్టింపు ఉత్పాదక శక్తికి పెంచడానికి తుట్టుమదుకు పట్టి లక్షల కిలోవాట్లవిద్యుదుత్పాదక కేంద్రంగా రూపొందించడానికి అనువుగా పథకం డిజైన్ చేయబడుతున్నది.

ఆంధ్రప్రదేశ్‌లో విద్యుచ్ఛక్తి డిమాండులో మూడింటిరెండువంతులు పరిశ్రమలనుండే వస్తున్నది.

అంతర్జాతీయాభివృద్ధి సంఘం ఐ.డి.ఏ- సంక్షిప్తంగా "ఇడా") భారతదేశానికి అందజేస్తున్న యీ పరపతి సౌకర్యం 50 సంవత్సరాలకు వర్తిస్తుంది. అసలు మొత్తం చెల్లింపు 1973 డిసెంబరు 1 నుండి ప్రారంభమౌతుంది. అప్పటినుండి ఏటా అసలు మొత్తము లో ఒకటవ శాతం ధనం చొప్పున పదేళ్ళు చెల్లించాలి, మిగిలిన 30 సంవత్సరాల్లో ఏటా 3 శాతం చొప్పున చెల్లించాలి. ఈ ఋణం మీద వడ్డీ ఏమీలేకుండగాని "ఇడా" పరిపాలనాత్మకవ్యయం నిమిత్తం మాత్రం ఏటా 3/4 శాతంచొప్పున వార్జీ ఉంటుంది.

"ఇడా" నుండి లభించే 2 కోట్ల డాలర్ల ఋణాన్ని భారత ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తిరుగాఋణముగా అందజేస్తుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఈ ఋణాన్ని 20 సంవత్సరాల్లో చెల్లించాలి ఈఋణంపై 4 న్నరశాతం వడ్డీ ఉంటుంది. కొత్తగూడెం విద్యుత్కేంద్రం నిర్మాణానికి అయ్యే వ్యయపథకి రెట్టింపు వ్యయపథి అనంతరము చెల్లింపు ప్రారంభమౌతుంది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము తనకు కేంద్రంనుండి లభించేఋణాన్ని కేంద్రం తనకు అమలుపరుస్తున్న షరతులతోనే రాష్ట్ర విద్యుచ్ఛక్తి లోటుకు అప్పుగా ఇస్తుంది. ఒక్క అరశాతము వడ్డీరేటు మాత్రం ఎక్కువ ఉంటుంది.

....—

మధ్యప్రదేశ్‌కు మరో 8 మంది డిప్యూటీ మంత్రుల నియామకం

భోపాల్, మే 24

మధ్యప్రదేశ్ మంత్రిమండలిలో మరో 8 మంది డిప్యూటీ మంత్రులు నేడు చేర్చుకోబడ్డారు.

ఈసాయంత్రానికి సాయంత్రమే రాజభవన్‌లో ఏర్పాటైన ప్రమాణస్వీకారోత్సవంలో ఆరుగురు డిప్యూటీ మంత్రులు ప్రమాణస్వీకారం చేసారు. మిగిలిన ఇరువురూ తరువాత ప్రమాణాలు స్వీకరిస్తారు.

14 మాసాలక్రితం ఏర్పడిన శ్రీ భగవన్ రావ్ మండ్లాయ్ మంత్రివర్గంలో 11 గురు మంత్రులు, నల్గురు డిప్యూటీ మంత్రులు ఉండేవారు; ఈ విస్తరణతో 11 గురు మంత్రులు 12 గురు డిప్యూటీ మంత్రులూ ఉంటారు.

చైనా దురాక్రమణను ఎదుర్కొంటాము

పాంబిమ్, మే 24

చైనా దురాక్రమణను ఎదుర్కొనడానికి భారతదేశం కృతనిశ్చయమై ఉన్నదని ప్రధాని నెహ్రూ ఇక్కడ ప్రకటించారు.

"చైనా దురాక్రమణను మనము ఎదుర్కొనాలి ఏ స్వతంత్ర దేశము ఎట్టి బెదిరింపులు లేక ఒత్తిడులకు లొంగదు." అని ప్రధాని అన్నారు. శాంతి అహింసల ప్రచారం చేసిన గాంధీమహాత్ముడు సహితంమనంచెడుకు లొంగి పోవాలి అని చెప్పలేడు అని అన్నారు వీరు.

29 మంది సభ్యులుగల గోవాసలహా సమితి సమావేశములో ప్రసంగిస్తూ ప్రధాని ప్రభుత్వముపై జరుగుతున్న విమర్శల ప్రస్తావించి మంచి పనుల సహితం విమర్శించేవారుంటారన్నారు. విమర్శ అవసరమేనని మంచి విమర్శ నిర్మాణాత్మకమైన విమర్శ కావాలని కోరారు.

ప్రపంచ బ్రహ్మచారుల-బ్రహ్మచారిణుల మహాసభ

బెర్లిన్, మే 24

ఈ సంవత్సరం ఆగస్టు నాల్గు నుంచి ఆరు వరకూ డస్సెల్‌డార్ఫ్‌లో ప్రపంచ బ్రహ్మచారుల మహాసభ ఒకటి జరుగుతుంది. హైన్‌హాల్ భవనంలో ఏర్పాటయిన యీ సభలో "బ్రహ్మచర్యం-కృత నిశ్చయంతోనా, గ్రహ పాటునా?"- "బ్రహ్మచారుల మనస్తత్వం" మొదలయిన విషయాలు చర్చిస్తారు.

రెండవ రోజున సాంఘిక కార్యక్రమాలు, బ్రహ్మచారిణులలో అందాల రాణి ఎన్నిక.

(గ్లోబల్)

ఏజెన్సీ ప్రాంతాలలోని ముత్తాదారి విధానం

రద్దుకు ప్రభుత్వ నిర్ణయం

హైదరాబాదు, మే 24

మార్చి 9 జనవరి విశాఖపట్నం ఏజెన్సీ ప్రాంతాలలో పన్నులవసూలు చేసే "ముత్తాదారి విధానం" త్వరలో రద్దుచేయబడుతుంది,

రాష్ట్ర మంత్రి మండలి సమావేశంలో నేడు ఈ సందర్భంగా నిర్ణయం తీసుకోబడింది.

ఈ రెండు జిల్లాలలోని ఏజెన్సీ ప్రాంతాలలో 150 మంది ముత్తాదార్లు ఉన్నారు. ఈ విధానాన్ని రద్దు చేయడానికై వీరికి ఇవ్వదగు నష్టపరిహారం ఐదులేక ఆరు లక్షల రూపాయలు ఉండగలదు.

జపాన్‌తో ఇనుము, ఉక్కు ఎగుమతి దిగుమతి ఒప్పందం

న్యూఢిల్లీ, మే 24

భారతదేశం నుండి 1963-64లో 2.54 మిలియన్ టన్నులు, 1964-65 లో 1.65 మిలియన్ టన్నుల మేరకు రకరకాల ఇనుపఖనిజాన్ని ఎగుమతి చేసే దుకు జపాన్‌తో ఒక ఒప్పందం ఏర్పాటు చేసుకోబడింది.

స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీ గోవిందనారాయణ్ నాయకత్వాన జపాన్‌లో పర్యటించిన బృందం గతరాత్రి తిరిగి వచ్చింది.

1963-64, 1964-65లో 4.58 కోట్ల విలువగల ఉక్కు సామగ్రుల దిగుమతికికూడా మరో ఒప్పందాన్ని వీరు జపాన్‌తో కుదుర్చుకున్నారు.

భారతదేశంనుండి ఇనుపఖనిజం కొనే ప్రధానదేశం జపాన. 62-63 లో 1.75 మిలియన్ టన్నుల ఇనుపరాయి జపాన్ మనదేశంనుండి దిగుమతి చేసుకుంది. 1964 నుండి పదేళ్ళపాటు కిరుబురు ఇనుపగనులనుండి అదనముగా 2 మిలియన్ టన్నులు, 1966 నుండి 15 సంవత్సరాలపాటు బైలదిల్లా గనులను డి 4 మిలియన్ టన్నులు అదనముగా ఇనుపరాయినిజపాన్ తెప్పించుకోగలదు.

.....

పశ్చిమ బెంగాల్‌లో 145 గ్రామదానగ్రామాలు

ఇందోర్, మే 24

పశ్చిమబెంగాల్‌లో ఏడు జిల్లాలపాటు ఆచార్య వినోబాభావే పర్యటించగా 145 గ్రామాలు వారికి "గ్రామదానం"గా లభించినవి. ఇందుతొమ్మిది గ్రామదాన గ్రామాలలో ఒక్కొక్కదానియందు 251 కుటుంబాలకు పైగా ఉన్నాయి.

మణిపూర్‌లో కొంత భాగం కల్లోల ప్రాంతముగా ప్రకటన

ఇంఫాల్, మే 24

కేంద్ర పాలిత ప్రాంతమగు మణిపూర్‌లోని ఉక్రుల్ సబ్ డివిజన్ మాతా.మారామ్ సర్కిల్‌లు టామెన్ గ్లాంగ్ సబ్ డివిజన్ 1963 డిసెంబర్ ఆఖరు వరకు కల్లోల ప్రాంతముగా ప్రకటింపబడినవి.

ఈ ప్రాంతంలో ప్రజలకు సహాయముగా సాయుధ దళాల పిలవాల్సిన అవసరం కల్గుతున్నదట.

ఈ ప్రాంతాలు ఎగువ బర్మా మరియు నాగ భూమికి ఆనుకొని ఉన్నాయి.

అస్సాంకు 45 వేల టన్నుల బియ్యం

కేంద్ర ప్రభుత్వం మంజూరు చేయనున్నటుల శ్రీ త్రిపాఠి వెల్లడి

బొంబాయి, మే 24

అస్సాంలో ఏర్పడిన ఆహార ధాన్యాల కొరత నివారణకై 45 వేల టన్నుల బియ్యాన్ని అలాట్ చేయ కేంద్రప్రభుత్వం అంగీకరించింది.

అస్సాం అభివృద్ధిశాఖమంత్రి కె.పి. త్రిపాఠి ఈ విషయాన్ని తెలిపారు. అస్సాం ప్రభుత్వం కేంద్రాన్ని లక్ష టన్నుల బియ్యం సరఫరా చేయవలసినదిగా కోరింది. గత సంవత్సరం అస్సాం మూడు మార్లు వరదలకు గురైంది. వరిపంటకు తెగుళ్లు తగిలిరు. 25 కోట్ల విలువగల పంట నాశనమైంది.

వచ్చే శుక్రవారం శ్రీ త్రిపాఠి ఢిల్లీవెళ్ళి కేంద్ర అధికార్లకు అస్సాం రాష్ట్ర ఆహార అవసరాల తెలుపనున్నారు.

ఇచ్చట వీరు పెట్రోలియం ఉత్పత్తులపై ఎక్సైజు పన్ను తగ్గించడం గూర్చి ఇండియన్ ఆయిల్ కంపెనీ అధికార్లతో సంప్రదించారు.

సెషన్స్‌కోర్టులో రోషన్ ఖానం కేసు విచారణ

మూడవనగర మేజస్ట్రేట్ ఉత్తర్వు

హైదరాబాదు, మే 24

రోషన్ ఖానం అపహరణ కేసు నిందితులు శ్రీరాంచంద్ర సింగ్ (51) మరి నల్గురను సెషన్స్ విచారణకు పంపుతూ నేడు మూడవ నగర మేజస్ట్రేట్ శ్రీ వై.వి. యాదగిరిరావు ఉత్తర్వు లిచ్చారు.

రాంచంద్రసింగ్‌పై ఐ.పి.సి. 109 సెక్షన్‌తో కలిపి చదువబడిన 366, 354, 342 సెక్షన్ల క్రింద; మొయిన్, సర్వర్, అలీసహిల్వాన్ల పై 366, 354, 342 సెక్షన్లక్రింద, కైజర్‌పై 506 సెక్షన్ క్రింద కేసులు విచారించబడుతాయి.

ప్రాసిక్యూషన్ తరపున ప్రధాన సాక్షి చాంద్‌మియా వాఙ్మూలాన్ని బట్టి నేరం జరిగినట్లు తెలుస్తున్నదని మేజస్ట్రేట్ పేర్కొంటూ విచారణను సెషన్స్‌కు పంపారు.

మేజస్ట్రేట్ తన ఉత్తర్వుల్లో సాక్ష్యాలను సమీక్షిస్తూ తన అనుచరుల ద్వారా రోషన్ ఖానంఅపహరణకు రామచంద్ర సింగ్ ప్రోత్సాహమిచ్చినట్లు రోషన్ ఖానునుపీర్జాదాగూడాలోనిఒకగుడిసెలోఅత్యాచారంగానిర్బంధించినట్లుప్రస్తావించారు. రోషన్ ఖానును బలవంతానైనా అనుభవించడానికే నిర్బంధించినట్లు ఏర్పడవచ్చునని తెలిసి కూడా మిగిలిన నల్గురు ఆమె అపహరణకు పూనుకున్నారు. కాగా 366 ఐ.పి.సి.ని అమలుపరిచే ఆస్కారం కనిపిస్తున్నది. ముద్దాయిల్లో ఒక్క రామచంద్రసింగ్ తప్ప మిగిలినవారంతా యువకులు, 18 - 22 మధ్యవయస్సువారు. పైగా ఎక్కువ ధనం ఉన్నవారు కాదు. ఐతే వారు కల్లంగళ్ళకు, హోటళ్ళకువెళ్ళేందుకు డబ్బెక్కడిది? రెండు రోజులు టాక్సీలోనే తిరగడానికి డబ్బెక్కడిది? ఈ ప్రశ్నలకు జవాబు చాంద్‌మియా సాక్ష్యమువల్ల లభిస్తుందని మేజస్ట్రేట్ పేర్కొన్నారు. రాంచంద్రసింగ్ గోషామహాల్‌లోని తన స్లీడర్ అజముద్దీన్ ఇంటికి వస్తూపోతున్నప్పుడు రోషన్ ఖానమ్‌ను చూశాడు. స్లీడర్‌వద్దగుమాస్తాద్వారా ఆమె వివరాలు తెలుసుకున్నాడు. కైజర్‌కు రాంచంద్రసింగ్ ఉద్యోగము ఇప్పించిఉన్నందున ఆతని మాటను కైజర్ కాదనలేడు. కైజర్ మిగిలిన వారిని కూర్చుకొని రోషన్‌ఖానం అపహరణకు పన్నాగం వేసుకున్నారు అని మేజస్ట్రేట్ సమీక్షించారు. రోషన్‌ఖానంకు ఈ పన్నాగం తెలియదు. మార్చి 13 వ తేదీ సాయంత్రం ఆమె ఒక దర్గీదుకాణానికి వెళ్ళివస్తుండగా ప్రక్కన మరో స్త్రీ ఉన్నదని పిల్లలు ఉన్నారనీ కూడాజంకక స్త్రీత్వాపట్ల అసభ్యంగా నీతివిరుద్ధంగా, అగౌరవంగా ముద్దాయిలు ప్రవర్తించి అపహరించి మునుపే అనుకున్నచోటికి చేర్చారు. కాగా నిందితులంతా కేసుకుసంబంధించి నేరంచేసినవారౌతున్నారని మేజస్ట్రేట్ పేర్కొన్నారు.

షోంబే గృహ నిర్బంధం

అంగరక్షకుల నిరాయుధీకరణ

ఎలిజబెత్‌విల్, మే 24

కొన్నివందల మందికాంగోజాతీయ సైనికులు, ఐక్యరాజ్యసమితి దళాలు యీవేళ కటాంగా అధ్యక్షుడు మోసే షోంబే అంగరక్షకులు 17 మందిని నిరాయుధం చేశాయి. నేడు వారిని అరెస్టు చేస్తున్నట్లు కూడా తెలుస్తున్నది.

కాంగో దళాలు, సమితి దళాలు గతరాత్రి షోంబే భవనాన్ని చుట్టుముట్టి యీ ఉదయం లోనప్రవేశించి 24 గైళ్ళను, కటాంగా పతాకాలను స్వాధీన పరుచుకున్నాయి.

గతరాత్రి నుండి షోంబే దాదాపు గృహనిర్బంధంలో ఉన్నట్లువుతున్నది.

సెలవుపై ఉన్న వ్యక్తిని హోటల్‌లో కలిసి తబాదిలా ఉత్తర్వు జారీ

జోగిపేట, మే 24

ఆందోల్ తాలూకా అల్లాదుర్గము పంచాయతి సమితి కార్యాలయములో అటెండర్‌గా ఉంటున్న ఒక వ్యక్తికి ఆ కార్యాలయం నాబర్‌తబాదిలా ఉత్తర్వులను జోగిపేటలోని ఒక హోటల్‌లో కలిసి జారీచేసినట్లు తెలుస్తున్నది. తబాదిలా చేయబడిన అటెండరు 20 వ తేదీ నుండి సెలవుమీద ఉన్నాడట. అయినా అధికారి అటెండర్‌ను హోటల్‌లో ఈసాయంత్రం కలిసి ఉత్తర్వులను జారీ చేసి సంతకం తీసుకున్న సంఘటనపై ఇతర సిబ్బంది ఆశ్చర్యం, విచారము తెలియజేసినట్లుకూడా తెలుస్తున్నది.

(మావిలేఖరి)

బలిమెలడామ్ జాయింట్ బోర్డు సమావేశం

హైదరాబాదు, మే 24

సీలేరు హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు యొక్క బలిమెల డామ్‌పై ఏర్పరచబడిన ఒరిస్సా ఆంధ్రప్రదేశ్‌ల జాయింట్ బోర్డు ఈనెల 26న సమావేశమై బలిమెలడామ్ నిర్మాణప్రగతిని సమీక్షిస్తుంది. ఈ సమావేశంలో పాల్గొనడానికి రేపు ఒరిస్సా ముఖ్యమంత్రి ఇక్కడికి ప్రత్యేక విమానంలో వస్తున్నారు.

కృపలానీ ఎన్నికల ప్రచారము

బలసిన పార్టీనే ఇంకా బలపించి ప్రయోజనం లేదు

జెట్‌పూరు, మే 24

ఇప్పటికే అత్యధిక మెజారిటీలో ఉన్న ప్రభుత్వపక్షాన్ని బలపరచాలో లేక ప్రతిపక్షాల బలపరచాలో రాజ్‌కోట నియోజకవర్గం ఓటర్లు తేల్చుకోవాలని ఇక్కడ నిన్న ఎన్నికల సమావేశంలో ప్రసంగిస్తూ అచార్య కృపలానీ ప్రశ్నించారు.

గతజనరల్ ఎన్నికలనుండి ప్రభుత్వ విధానాలు ఏతీరుగా ఉన్నాయో ప్రజలు రుచిచూస్తూనే ఉన్నారని కావున ఇంకా ప్రభుత్వపక్షాన్నే బలపరచడంవల్ల ప్రయోజనం లేదన్నారు వీరు. కాంగ్రెస్ గనుక పదవిచ్యుతమైతే దేశపరిపాలనా భారాన్ని వహించగల వారెవరూ లేరన్న ప్రచారము జరుగుతూ ఉన్నదని పూర్వము బ్రిటిష్ పాలకులుగూడా ఇట్టి వాదనే చేసేవారని అప్పుడు గాంధీజీ ఇచ్చిన సమాధానం "దేశాన్నిమీరు దేవునికిఇచ్చి వదలండి, అరాజకము ఉంటుందోలేక ఏముంటుందోమీరేచూడగలరని" ఇప్పుడుగూడా అదే సమాధానాన్ని ఇవ్వవచ్చన్నారు. మనదేశములో సమర్థులైన వారెందరో ఉన్నారు. వారు ప్రభుత్వపక్షంలో ఉన్నా ప్రతిపక్షాలలోఉన్నా దేశము వారి సేవల గ్రహించాలి అని శ్రీ కృపలానీ అన్నారు.

మన విదేశాంగ విధానం విఫలమైనంతగా మరేదేశవిధానం కాలేదని కృపలానీ అన్నారు. రెండవ ప్రపంచ యుద్ధానంతరం మనదేశంపై జరిగినవిధంగా దాడి ఏదేశంపైజరుగలేదు. రెండవ ప్రపంచ యుద్ధంలో ఉత్తమ సైనికులుగా పేరు ప్రఖ్యాతుల ఆర్జించుకున్న మనసైన్యం నగుబాటుపాలుకావలసి వచ్చింది 1950 నుండి చైనా ప్రమాదాన్నిగూర్చి తాము హెచ్చరిస్తున్నా ప్రయోజనం కాన్పించలేదని కృపలానీ అన్నారు. చైనా జరిపిన దాడిలో ఒక చైనా సైనికుడు చంపబడినట్లు లేక యుద్ధఖైదీగా మనంపట్టుకున్నట్టు వినలేదు. కాంగ్రెస్ అందరి సహకారాన్ని కోరుతున్నది నిజమేకాని తన పక్షులపైనే ఇతరులు సహకరించాలనడం కాంగ్రెస్ మినహా ఇతరులకు పలుకుబడి విలువ ఉండగూడదనడము సరికాదు అని కృపలానీ విమర్శించారు.

ఇండియా సరిహద్దు, నాగప్రాంతంలో పనిచేసే పోలీస్ సిబ్బంది

పిల్లలకు విద్యాసౌకర్యాల విస్తరణ

హైదరాబాదు, మే 24

ఇండియా టిబెట్ సరిహద్దు మరియు నాగభూమి ప్రాంతమందు పనిచేసే సాయుధదళాల వారిపిల్లలకు ఇచ్చునట్టి విద్యాసౌకర్యాల ఆ ప్రాంతాలలో పనిచేయు పోలీస్ దళాల పిల్లలకుగూడా ఇవ్వ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. నేటి మంత్రిమండలి సమావేశంలో ఈ నిర్ణయము తీసుకొనబడింది. ఈ పిల్లలకు ఫీజులు మినహాయింపు స్కాలర్ షిప్పులు, స్టయిఫెండులు, పుస్తకాల అలవెన్సుల ఇవ్వడంలో తర్జీ ఉంటుంది.

—....

మరో 454 మంది చైనీయుల స్వదేశ గమనం

నేడే మద్రాసునుండి నౌకలో ప్రయాణం

మద్రాసు, మే 24

దేవులీ శిబిరంలోఉన్న చైనాపౌరులు 454 మంది గల రెండో జట్టు మే 25న చైనా నౌకలో మద్రాసునుండి చైనాకు వెళ్ళారు. ఈజట్టు మే 21న దేవులీనుండి 16 బస్సుల్లో కోటాకు వెళ్ళింది. అక్కడినుండి ఆసాయంత్రమే ప్రత్యేక రైలులో పైలుదేరి మద్రాసు వచ్చారు.

ఈ చైనా నిర్బంధితులు ప్రయాణంచేస్తున్న రైలుకు ఒక ఆసుపత్రి బోగీ, ఒక వంటబోగీ, మంచినీరునిలువ ఉంచేబోగీ, కూడా ఏర్పాటయ్యాయి. ఒక డాక్టరు, నర్సు, మంత్రసాని, ఇద్దరు కంపౌండర్లు, ఇద్దరు అటెండెంట్లు, 22 మంది కేటరింగ్ సిబ్బంది, ఒక సమాచార మాధికారికూడా ఈ జట్టుతో రైలులో వచ్చారు.

ప్రతి కుటుంబానికీ రు. 660 విలువగల విదేశీద్రవ్యం, దారి ఖర్చులకయి కొంత మొత్తం ఇవ్వబడ్డాయి.

కెన్యా ఎన్నికల్లో సోమాలీల రభస

పోలీసు కాల్పుల్లో ముగ్గురి మృతి: ఆఫ్రికా ఐక్యతా కృషిలో హంసపాదు

నైరోబి, మే 24

సోమాలీ ప్రజలు అధికంగా ఉన్న కెన్యా ఉత్తరసరిహద్దు జిల్లాలో జరుగుతున్న ఎన్నికల్ని బాయికాట్ చేస్తూ ఓటర్లు వచ్చి ఓట్లు వేయకుండా నేడు వెయ్యిమంది సోమాలీ కొండజాతుల వారు. అటకాయించగా పోలీసులు కాల్పులు జరిపారు. ముగ్గురు చనిపోయారు. మరో 9 మంది గాయపడ్డారు.

పొరుగున ఉన్న సోమాలియాతో లీనంకావడానికి తమ డిమాండును బ్రిటిష్ ప్రభుత్వం కెన్యాస్వాతంత్ర్యానికి పూర్వమే మంజూరు చేయనందుకు ఈప్రాంతపు సోమాలీలు నిరసన తెలుపుతున్నారు.

ఎన్నికలుజరుగుతున్న ఇసియోలోలో సేనలు, పోలీసుదళాలు నిలుపబడ్డాయి. కెన్యా ప్రతినిధుల సభకు జరుగుతున్న యీ ఎన్నికలు ఆదివారంతో ముగుస్తాయి. గెలిచినపార్టీ కెన్యాలో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేస్తుంది. సంపూర్ణ స్వాతంత్ర్య సాధనలో యిదితుది రాజ్యాంగదళ.

కెన్యా-సోమాలియాలకు గల యీ సరిహద్దుతగాదా, ఆఫ్రికా రాజ్యాధినేతల సమావేశంలో కూడా ప్రతిఫలించింది సరిహద్దువివాదాల్ని ప్రస్తావించరాదని ముందుగా అనుకున్నప్పటికీ సోమాలియాఅధ్యక్షుడు ఉస్మాన్ వేదికఎక్కి కెన్యా ఉత్తర సరిహద్దు జిల్లాలోను, ఫ్రెంచిసోమాలీల్యాండులోను, ఇథోపియాలోను ఉన్న సోమాలీలకు స్వయం నిర్ణయాధికారపు హక్కు నివ్వాలని డిమాండుచేశాడు. రాజ్యాధినేతలసమావేశంవారికిఅతిథ్యం ఇస్తున్న ఇథోపియారాజు హైలీ సెలాసీయీ ప్రసంగానికి కొంతవిసుగుకున్నాడు. (అడిస్‌అబాబా ఇథోపియా రాజధాని.

—....

కృపలానీ, లోహియాల ఎన్నికకు భూదేశ్ గుప్త విచారం

హైదరాబాదు, మే 24

అతివాద అభివృద్ధి నిరోధకుడైన అచార్య కృపలానీ, పదేళ్ళక్రితమే పదేళ్ళల్లో విప్లవానికై హామీ యిచ్చి యిప్పుడు మతపాతకిక శక్తుల బలంతో లోకసభలో ప్రవేశించడా॥ లోహియా గెలవడానికి కాంగ్రెసు కారణభూతమైన దుకు రాజ్యసభలోని కమ్యూనిస్టు వర్గం నాయకుడు శ్రీ భూదేశ్ గుప్త విచారం వ్యక్త పరిచారు.

ప్రధానిశ్రీ నెహ్రూ రాజీనామా యివ్వాలని కోరుతూ అప్పుడే డా॥ లోహియా ప్రకటనలు పొరపాటైనందుకు కూడా ఆయన విచారము వ్యక్తపరుస్తూ తటస్థ రాజనీతి విషయములో కమ్యూనిస్టుపార్టీ ప్రధాని శ్రీ నెహ్రూకు అండగా ఉటుందన్నారు.

ప్రస్తుతం మారినపరిస్థితుల్లోకమ్యూనిస్టు డిమాండ్యాలను విడనాడలేయాలని ఆయన కోరారు. ఏప్రస్థితుల్లోనూ ఇండియా కాశ్మీర్‌ను వదులుకోదని శ్రీ గుప్త పేర్కొన్నారు.

ప్రశాంతగిర్జీ కోశిలో నేడు జరిగిన బహిరంగసభకు శ్రీ ఎన్. సత్యనారాయణరెడ్డి అధ్యక్షత వహించారు.

లారీ బోల్తాపడి ఒకని మృతి

నిజామాబాదునద్ద ప్రమాదంలో మరో 5 గురికిగాయాలు

నిజామాబాదు, మే 24

నిజామాబాదుకు 13 మైళ్ల దూరాన గల ఒక ప్రదేశాన లారీ బోల్తాపడి ఒకరు చనిపోయారు, మరి 5 గురు గాయపడ్డారని తెలుస్తున్నది.

గాయాలతో ఉన్న వైద్వర్ను నిజామాబాద్ ఆసుపత్రిలో చేర్చారు; పరిస్థితి ప్రమాదకరంగా ఉన్నట్టు తెలుసున్నది.

ఒక్క నెలరోజులు కమ్యూనిస్టుపార్టీని పరిపాలించనిస్తే-

ఖమ్మం, మే 24

కమ్యూనిస్టు పార్టీకి ఒక్క నెలరోజులు దేశ పరిపాలనావకాశమిస్తే రహస్యంగా దాచబడిఉన్న 2 వేలకోట్ల రూపాయల విలువగల బంగారాన్ని వెలికి తెచ్చి ఆబంగారాన్ని తిరిగి అధికారాన్ని కాంగ్రెసుకు అప్పగిస్తామని లోకసభలోని కమ్యూనిస్టువర్గ నాయకుడు శ్రీ ఎ.కె. గోపాలన్ ఇక్కడ అన్నారు.

గతబుధవారంనాడు శ్రీగోపాలన్ ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ దాచి ఉంచబడిన బంగారాన్ని వెలికి తీయడంలో బంగారం కంట్రోలు ఉత్తర్వు విఫలమైందన్నారు. కమ్యూనిస్టు డిమాండ్యాల్ని విడుదలచేయాలనీ, భారత రక్షణ నిబంధనలను తొలగించాలనీ ఆయన డిమాండు చేశారు.

ప్రభుత్వ పన్నుల విధానాన్ని కూడా ఆయన విమర్శించారు.

ఇండోనేషియా, ఫిలిప్పీన్లు, మలయా

జూన్ 7న విదేశాంగ మంత్రుల సమావేశం

మనిలా, మే 24

ఇండోనేషియా, మలయా, ఫిలిప్పీన్ల విదేశాంగమంత్రులు వారము దినాల సమావేశం జూన్ 7న ఇక్కడ ప్రారంభంకాగలదని నిన్న ప్రకటింపబడింది.

జపాన్, ఐరోపాల పర్యటనకయి వెళ్ళుతున్న ఇండోనేషియా అధ్యక్షుడు సుకర్నో ఇక్కడ నేడాగిన సందర్భంగా ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు మకపగల్‌ను కలిసినప్పుడు యీ విదేశాంగ మంత్రుల సమావేశం గురించి నిర్ణయం తీసుకోబడింది.

మూడురాజ్యాల అధిపతుల సమావేశం ఏర్పాటును గూర్చి కూడా విదేశాంగ మంత్రుల సమావేశంలో పరిశీలిస్తారు.

—....

సెకండుకి 42 వేల లెక్కలు చేసే కొత్త యంత్రము

న్యూఢిల్లీ, మే 24

జర్మనీలో డరమ్‌స్టేట్ లో ఏర్పాటు చేసిన జర్మన్ కేలిక్యులేటింగ్ కేంద్రములో ఉపయోగిస్తున్న ఎలక్ట్రిక్ లెక్కలయంత్రం సెకండుకి 42,000 కి సమాధాన మిస్తుంది. అంటే ఒకమనిషి మామూలుగా ఆఫీసులలో ఉపయోగించే యంత్రతో 40 ఏళ్ళపాటు పనిచేస్తే చేయగల లెక్కలని ఈ యంత్రము ఒక గంటలో చేస్తుందన్న మాట.

జర్మన్ కేంద్ర ప్రభుత్వం, హెస్సెను రాష్ట్రప్రభుత్వం జర్మన్ పరిశోధనా సంస్థలు కల్సిదీనిని ఏర్పాటు చేశాయి. ఇకముందు ఈ యంత్రం సాంకేతిక పరిజ్ఞానులకి విశ్వవిద్యాలయాలకి మేక్సు ప్లాంకు సంస్థానికి కూడా కావల్సిన పనిచేస్తుంది.

(గ్లోబల్)

యూనిటు స్థాయి ఉత్పత్తి సంఘాలు

హైదరాబాదు, మే 24

ప్రస్తుత అత్యవసర పరిస్థితి దృష్ట్యా ప్రభుత్వం, రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయిలలో అత్యవసర ఉత్పత్తి సంఘాలను నియమించింది. రక్షణ ఉత్పత్తి లేక దీని సహాయక ఉత్పత్తులకు సంబంధించిన పారిశ్రామిక సంస్థలలోనూ ఇలాంటి సంఘాలనే ఏర్పరుస్తారు.

ఈ యూనిట్ స్థాయి అత్యవసర ఉత్పత్తి సంఘాలలో మేనేజ్‌మెంట్ పనివారల ప్రతినిధులు సభ్యులుగా వుంటారు. ఉత్పత్తుల పెరుగుదలను మార్గాల నన్వేషించడం, పైరువారీలు జరగకుండా చూడటంద్వారా ఖర్చులు తగ్గించడం, అదనపు షిఫ్టులు, అదనపు పిస్టులలో పని చేయడానికి గల అవకాశాలను పరిశీలించడం, స్థాపిత యంత్రశక్తిని సంపూర్ణంగా వినియోగించుకోవడం ఈ సంఘాల ప్రాథమిక విధులు.

జూన్ 20న ముఖ్యమంత్రి స్వర్ణోత్సవం

రూ. 50వేల నిధి సమర్పణ

హైదరాబాద్, మే 24

ముఖ్యమంత్రి శ్రీ సంజీవ రెడ్డి స్వర్ణోత్సవాన్ని జూన్ 20వ తేదీన ఎగ్జిబిషన్ మైదానములో జరుపుటకు స్వర్ణోత్సవ కమిటీ నిర్ణయించింది. ఎగ్జిబిషన్ మైదానములో ఆనాడు బహిరంగసభ తర్వాత సాంస్కృతిక కార్యక్రమము జరుగుతుంది.

ఈ స్వర్ణోత్సవ కమిటీ కార్యదర్శి ఎర్రం సత్యనారాయణ ఎం.ఎల్.సి. ఈ కార్యక్రమానికి కేంద్ర హోం మంత్రి లాల్ బహదూర్ శాస్త్రి మూడు దక్షిణ రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరవుతారని తెలిపారు. స్వర్ణోత్సవ కార్యక్రమము ఇంకా సిద్ధం చేయబడలేదు. ముఖ్యమంత్రికి అనాడు రు. 50 వేల నిధి సమర్పింపబడుతుంది ఒక అభినందన సంచికగూడా అచ్చు వేయబడుతుంది.

మెదక్ జిల్లాలో విద్యుత్‌సౌకర్యాల విస్తరణ

హైదరాబాద్, మే 24

మెదకుజిల్లా సంగారెడ్డి తాలూకాలోని ఇస్మాయిల్ ఖాన్‌పేట్ గ్రామంలో 40 ఇండ్లకు, 8 వ్యవసాయ సర్వీసులకు, 4 పారిశ్రామిక సర్వీసులకు, 40 విధిదీపాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయడానికి సంబంధించిన ప్రతిపాదనను విద్యుచ్ఛక్తి పథకాల చీఫ్ ఇంజనీర్ ఆమోదించారు. ఇందుకుగాను రు. 52,650ల ఖర్చును కూడా ఆయన మంజూరు చేశారు.

బల్గేరియాలో నాన్‌ఫెర్రస్ లోహ పరిశ్రమాభివృద్ధి

సోఫియా, మే 24

గడచినవేడాది బల్గేరియాలో 114వేల టన్నుల నాన్‌ఫెర్రస్ - రాగి, సీసం, తుత్తునాగం-లోహాలు ఉత్పత్తి చేయబడ్డాయి. ఈ ఏడాది ఈ ఉత్పత్తి మరొక 18వేల టన్నులు ఎక్కువవుతుంది. తుత్తునాగం 55వేల టన్నులు ఉత్పత్తి అవుతుంది. తుత్తునాగము తలసరి ఉత్పత్తిలో యూరప్‌లోనిప్రధాన రాజ్యాలలో బల్గేరియా ఒకటి.

బల్గేరియాలో గడచిన 15 ఏళ్ళలో నాన్‌ఫెర్రస్‌లోహ పరిశ్రమబాగా అభివృద్ధి అయింది. ఈ దశలో లోహసంపదలను బాగా అన్వేషించి, ప్లాన్‌డెవ్. కుర్దుజలీ, పిర్డోప్ పట్టణాలలో లోహశుద్ధికర్మాగారాలు నెలకొల్పబడ్డాయి- పనాగ్యురిస్టే పట్టణానికి సమీపములో నిర్మించబడుతున్న రాగి లోహ శుద్ధికర్మాగారము సాలుకు 80 లక్షల టన్నుల ముడిరాగిని శుద్ధిచేయగలదు. ఇందు మూలముగా 1965 నాటికి రాగి ఉత్పత్తిని సాలుకు 45వేల టన్నులకు పెంచడము సాధ్యమవుతుంది. అప్పటికి నాన్‌ఫెర్రస్ లోహాలఉత్పత్తి మొత్తము 210వేల టన్నులవుతుంది.

1980నాటికి నాన్‌ఫెర్రస్ లోహాల ఉత్పత్తిని 800,000 టన్నులకు పెంచవచ్చునని అంచనాలు తెలియ జేస్తున్నాయి. అందులో 70,000 టన్నుల రాగి, 140,000 టన్నుల సీసము, 90,000 టన్నుల తుత్తునాగము ఉంటాయి.

9వ వారం
బసంత్ నటరాజ్
హైదరాబాద్ సికింద్రాబాద్
లలితా శివజ్యోతి పిక్చర్స్ వారి
లవకుశ
కలర్ చిత్రం
పి.పుల్లయ్య సి.యస్.రావు
ప్రతిరోజూ 3 ఆటలు...
2.గం 6.గం 9.45గం. 65

లోకకృత్ సం॥ జ్యేష్ఠ శు॥ తదియ
బా 12-29 మృగశిం ఉ 7-59
వ వ 2-50 మొ: 5-20 వరకు
(శాలివాహన శకము: 4-8-1885,
25-5-1963 శని వారము

"రూపెలో పురుషునకుంగల నానా వైకల్యములును నరనాయక శాస్త్రి నూన దృష్టిగనుగొనగానగుదాత్పర్య శుద్ధి కలితాత్మునకున్."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక
ఫోన్ నెం. 35280
25 మే 1963
శని వారము

ఉత్తర ప్రదేశ్ ఉప ఎన్నికలు

—(o)—

ఉత్తరప్రదేశ్ ఉపయెన్నికలు ప్రత్యేకించి అమ్రోహా, ఫరూకాబాదు, జూన్ పూర్ పార్లమెంటరీ స్థానాల ఫలితాలు చాల విచిత్రముగా నున్నవి; చాల ఆశ్చర్యాన్ని కలిగించినవి. నిజానికి వివిధ రాష్ట్రాలలో జరుగుచున్న ఉప యెన్నికలయందు కాంగ్రెసు ఘనవిజయాలను సాధించుచున్నది. ఇదివరకు కాంగ్రెసు అభ్యర్థులు గెలువని స్థానాలు గూడ యీ మారు కాంగ్రెసుకు కైవసమైనవి. ఇందుకునిదర్శనముగా బెంగాల్ రాష్ట్ర శాసనసభ ఉపయెన్నికల ఫలితాలను ఉదాహరించవచ్చును; గడచిన సాధారణ యెన్నికలయందు ప్రతిపక్షాల వారుసంపాదించిన ఓట్లకంటెను అత్యధికమైన ఓట్లతో యీసారి కాంగ్రెసు ఆ స్థానాలను దక్కించుకొనినది. బెంగాల్ వరకు పోనక్కరలేదు; మన రాష్ట్రములో శాసనసభకుజరిగిన రెండు ఉపయెన్నికలలోను కాంగ్రెసు అపూర్వమైన విజయాన్ని పొందినది. ఉత్తర ప్రదేశులో గూడా రాష్ట్ర శాసనసభకు జరిగిన ఉప యెన్నికలయందు ప్రతిపక్షాలు చిత్తుగా ఓడిపోయినవి. ఉత్తర ప్రదేశ్ శాసనసభ ఉప యెన్నికల ఫలితాలను గమనించినపుడు అమ్రోహా తదితర పార్లమెంటరీ స్థానాలను కాంగ్రెసు గెలుచుకొనగలదనువిశ్వాసము సర్వత్రా వ్యాపించియుండెను.

కాని ఫలితాలు మాత్రము మరొక విధముగా నున్నవి. గడచిన సాధారణ యెన్నికలయందు జాన్‌పూర్ నియోజక వర్గములో అనామకుడైన ఒక జనసంఘ అభ్యర్థి గెలుపొందినాడు. మొన్న జరిగిన ఉపయెన్నికలో జాన్‌పూర్ పార్లమెంటరీ నియోజక వర్గములో జనసంఘ ప్రధాన కార్యదర్శికి వ్యతిరేకముగా నిలుచున్న కాంగ్రెసు అభ్యర్థి హఫీజ్ సాహెబ్, డాక్టర్ కేస్కార్ లవలె పేరు పొందినవాడు కాదు. తమప్రధాన కార్యదర్శిని గెలుపించుకో "నవలెనని జాన్‌పూర్‌లో జనసంఘము యెంత ప్రయత్నించినప్పటికిని లాభములేకపోయినది. సాధారణ యెన్నికలో, సంవత్సరము క్రిందట, జనసంఘమును గెలిపించిన ప్రజలే యీ మారు అమ్రోహాలో ఆచార్యకృపలానిగాని, ఫరూకాబాదులో డాక్టర్ లోహియాగాని సంపాదించలేని మెజారిటీ వోటుతో కాంగ్రెసు అభ్యర్థిని గెలిపించినారు. ఇందుకు రెండు కారణాలను మనము చూపించవచ్చును; ఒకటి—జనసంఘానికి ప్రజల వ్యతిరేకత; రెండవది కాంగ్రెసుమీద ప్రజలకున్న విశ్వాసము మరియు కాంగ్రెసు కార్యకర్తల ఐక్యత, అవిరళకృషి. కాంగ్రెసు సంస్థలో, కార్యకర్తలలో యీ ఐక్యత, అవిరళకృషి లోపించినందువలననే అమ్రోహా, ఫరూకాబాదు నియోజక వర్గాలలో కాంగ్రెసు మీద ప్రజలకున్న అభిమానాన్ని సరిగా ఉపయోగించుకొనుట జరుగలేదు.

అంగీగాని ఆచార్య కృపలాని, రామ మనోహర్ లోహియాల విజయము ప్రతిపక్షాల బలానికి నిదర్శనముకాదు; యిది కేవలము కాంగ్రెసులోని అనైక్యతకు మాత్రమే చిహ్నము. అమ్రోహా, ఫరూకాబాదులు మొదటినుండియు కాంగ్రెసు స్థానాలు; యీ రెండు స్థానాలలోను యీ సారి గెలుపొందిన అభ్యర్థుల వెనుక నిలచిన శక్తులకు ప్రక్క ప్రక్క నియోజక వర్గాలలోనే ఘోరమైన పరాజయము సంభవించినది. అమ్రోహా, ఫరూకాబాదు యెన్నికఫలితాల ప్రభావాన్ని జరుగనున్న యితర యెన్నికలమీద పడవేయడానికి ప్రతిపక్షాలు ప్రయత్నము జరుపుచున్నవి. తాత్కాలికమైన, స్వల్పమైన విజయాన్ని కొండంతలుచేసి గర్వపడి ప్రతిపక్షాలు విచ్చలవిడిగా చెలరేగుచున్న సూచనలు రాజకోట నియోజక వర్గములో పొడగట్టినవి; ఈ చేష్టలు తీవ్రముగా గర్హించవలసినవి. అమ్రోహా, ఫరూకాబాదు ఫలితాల కారణాలను గురించి తగు విచారణ జరిపి స్థానిక కాంగ్రెసులోని అవకతవకలను సరిదిద్దడానికి కాంగ్రెసు అధిష్ఠానవర్గము తగు చర్యలను గైకొనగలదని విశ్వసించుచున్నాము.

అమ్రోహా, ఫరూకాబాద్ ఉపఎన్నికలు: ప్రజలు ఇచ్చిన తీర్పు

సోషలిస్టు నాయకుడు డాక్టర్ రామమనోహర్ లోహియా ప్రకటన

ఫరూకాబాద్, మే 24

అమ్రోహా, ఫరుకాబాద్ నియోజకవర్గాల ప్రజలు కాంగ్రెసుకు ధైర్యముగా స్పష్టంగా జవాబు చెప్పారని సోషలిస్టు నాయకుడు డాక్టరు రామమనోహర్ లోహియా అన్నారు. కాంగ్రెస్ విధానాలు మరియు నాయకత్వానికి వ్యతిరేకంగా ప్రజలు ఇచ్చిన తీర్పే ఈ ఉపఎన్నికల ఫలితాలు అని వ్యాఖ్యానించారాయన. ప్రధాని నెహ్రూ బ్యాలెట్ పెట్టె తీర్పున గౌరవించి ప్రజాస్వామిక సాంప్రదాయాల పరిపోషింపదలుస్తే రాజీనామా ఇచ్చి తమ నియోజకవర్గమగు ఫూల్పూర్ నుండి తిరిగి ఎన్నిక కావాలన్నారు డాక్టర్ లోహియా.

సిమెంటు, మోటారు రవాణా పరిశ్రమలు

హైద్రాబాద్, మే 24

పారిశ్రామిక వివాదాల చట్టం నిమిత్తమై ఆంధ్రప్రదేశ్‌లో సిమెంటు పరిశ్రమను 1963 జూలై 21వ తేదీ నుంచి మరో ఆరునెలలవరకు ప్రజోపయోగ కరమయిన సర్వీసుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. మోటారు రవాణా పరిశ్రమకూడా ఇదే నిమిత్తమై 1963 జూన్ 27వ తేదీ నుంచి మరో ఆరునెలలవరకు ప్రజోపయోగ కరమైన సర్వీసుగా ప్రకటించబడింది.

4377 గ్రాముల బంగారం స్వాధీనం

వార్ధాగంజ్, మే 24

ఇక్కడి ఇద్దరు ప్రముఖ వ్యాపారస్థులవద్ద 4377 గ్రాముల బంగారు నగల సెంట్రల్ ఎక్సైజుశాఖ ఉద్యోగులు స్వాధీనపరచుకున్నారు.

ప్రధానిచే క్రైస్తవ, హిందూ దేవాలయాల సందర్శన

పాంబన్, మే 24

ప్రధాని శ్రీ నెహ్రూ నిన్న పాత గోవాకువెళ్ళి అక్కడ సెయింట్ ఫ్రాన్సిస్ జేవియర్ బసిలికా చర్చిని సందర్శించారు. 1510 లో నవంబరు 25న సెయింట్ ఫ్రాన్సిస్ జేవియర్ ఉత్సవం నాడు గోవాను తిరిగివశపరచుకున్నందుకు చిహ్నంగా అల్బుకర్క్ నిర్మించిన పెద్ద చర్చి ఇది. శ్రీ నెహ్రూ ఫ్రాన్సిస్ జేవియర్ పేటికవద్దకు వెళ్ళి అక్కడ 17వ శతాబ్దంలో గోవా కళాకారులు చిత్రించిన బైబిల్ దృశ్యాలను చూచారు.

శ్రీ నెహ్రూతోటు శ్రీమతి ఇందిరా గాంధి, లెఫ్టినెంట్ గవర్నర్ శివ శంకర్ కూడా ఉన్నారు.

బాజీలిస్ చర్చిలో ప్రధాని శ్రీ నెహ్రూ ప్రధాన వేదికను సమీపించి సెయింట్ గ్జేవియర్ భౌతికావశేషాలుంచబడిన కాస్కెట్‌ను దర్శించారు. 12వ పోప్ పియస్ ఈ చర్చికి బసిలికా గుర్తించిన స్వర్ణరోజాను కూడా ఆయన చూశారు.

పాంబన్ నుండి 9 మైళ్ళదూరాన ఉన్న ఈ పాతగోవా క్రైస్తవ పీఠాలను సందర్శించిన తర్వాత ప్రధాని శ్రీ నెహ్రూ 20 కిలోమీటర్లదూరాన ఉన్న మంగేషి దేవాలయానికివెళ్ళారు ప్రధానద్వారంవద్ద పూజారి ఆయనకు తిలకముంచారు. శ్రీ నెహ్రూ రెండు ఫ్లాంగులు దేవాలయంచేరుకోడానికై నడిచారు. శ్రీ నెహ్రూ పాదరక్షలు విడిచి గర్భగుడిలోకి వెళ్లగా అర్చకులు హారతినిచ్చారు. అక్కడి నుండి ఆయన కాపాలా అనుచోటగల మరో ప్రాచీన దేవాలయం శాంతదుర్గాలయాన్ని కూడా సందర్శించారు.

దుర్గాలో ఆయన ఒక మాంటెస్సోరి పాఠశాల బాలవాడిని చూశారు కూడా.

శ్రీ నెహ్రూ పోండానుండి మార్గోవాకు వెళ్ళారు. దారిలో అనేక గ్రామాల్లో ఆయనకు స్వాగతమిచ్చారు. సంతోషసూచకంగాగ్రామస్తులుజాతీయ జెండా ప్రేల్చారు. మార్గోవాలో 10వేలమందిపౌరులు ప్రధాని నెహ్రూకు జయజయధ్వానాలతో స్వాగతమిచ్చారు.

పోండాలో రైతుల సమావేశం

ప్రధాని శ్రీ నెహ్రూ పోండాలో రైతుల సమావేశమందు ప్రసంగిస్తూ జాతికి రైతులకు కూడా ప్రయోజనకారిగా అధికోత్పత్తికై శాస్త్రీయ విధానాలవలంబించాల్సిందిగాకోరారు.

నైనా దురాక్రమణ పరిస్థితులలో రైతులు సమైక్యంగా వ్యవహరించాలని ఆయన అన్నారు. దురాక్రమణ ప్రమాదానికి గోవా చాలాదూరంగా ఉందనుకోరాదని దేశంలో ఏ భాగానికి ప్రమాదమేర్పడినా దేశానికిమొత్తముగా ప్రమాదమేననీ హెచ్చరించారు.

గోవా అభివృద్ధికి చాలా అవకాశాలున్నాయనీ ఇందుకై కేంద్రప్రభుత్వం సహాయపడగలదనీ శ్రీ నెహ్రూ అన్నారు.

సంయుక్త అరబ్ రిపబ్లిక్‌లో కొత్త ప్రాజక్టులు

కైరో, మే 24

కెయిరోకు 50కిలోమీటర్లదూరాన బెల్లా పట్టణంవద్ద నైలు నదిపై ఒక కొత్తవంతెన నిర్మాణానికై బల్గేరియన్ ఇంజనీర్లు, చెకోస్లావాక్ ప్రతినిధులతో కలిపి సన్నాహక కృషిపూర్తి చేస్తున్నారు. ఈ వంతెనకు పునాదులు వేసేపని యీనెలాఖరున మొదలవుతుంది.

ఈ ఏడాది ఆస్వాన్ పట్టణంలో కార్బైడ్, పెట్రోకెమికాల్ ఫ్యాక్టరీ నిర్మించబడుతుంది. దీనికి డిజైన్‌లూ, యంత్రాలు బల్గేరియాలో తయారవుతాయి.

ఆహార వస్తువుల కల్తీనేరాలు

నిందితులకు జరిమానాలు

హైద్రాబాదు, మే 24

కల్తీపసువు అమ్మాడన్న ఆరోపణపై సుఖాస్‌రోడ్డులోని ఒక కిరాణా కొట్టు యజమాని శంకర్‌లాల్ అను వ్యాపారికి సికింద్రాబాద్ 5వ నగర మేజిస్ట్రేట్ శ్రీ రామకృష్ణ రూ. 175లు జరిమానా విధించారు. కల్తీపాలు అమ్మాడన్న ఆరోపణపై సయ్యద్ హుస్సేన్ అనువానికి రూ. 25లు జరిమానాను అదే మేజిస్ట్రేట్ విధించాడు. కల్తీపాలు అమ్మినందుకు సరోజినీదేవి రోడ్డులోని న్యూమిలాప్ రెస్టారెంటు యజమాని మహ్మద్ గౌసుకు రూ. 50లు జరిమానా విధించబడినది.

హైద్రాబాదు మున్సిపల్ కార్పొరేషన్ సికింద్రాబాదు డివిజన్ ఫుడ్ ఇన్స్పెక్టర్ శ్రీ ఎ. పాండురంగం యీ నేరస్తులపై చార్జిషీటు దాఖలు చేశారు.

ఆసవారిష్టాలపై నిర్బంధాలు

తొలగించాలని ఆయుర్వేద వైద్యుల విజ్ఞప్తి

విజయవాడ, మే 24

"అసోసియేటెడ్ ఆయుర్వేదిక్ ఫార్మసీస్" వారి మూడవ సర్వసభ్య సమావేశము యీనెల 15న విజయవాడలో ఇండియన్ మెడిసన్ హౌస్ వారి నాగార్జునభవనమునందు డాక్టరు కె. వి. యన్. అవధానులు [దుర్గా ఫార్మసీ] అధ్యక్షతన జరిగినది. వివిధ ప్రాంతముల నుండి ఫార్మసీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఆంధ్రా ఆయుర్వేద బోర్డు అధ్యక్షులు డా॥ వై. సూర్యనారాయణరావుకూడా ప్రత్యేకావాహ్వానముపై హాజరయిరి. వారిని అసోసియేషన్ వారు నూతన వస్త్రములతో సన్మానించిరి.

ఆసవారిష్టములలోసామాన్యముగా వాడుకలోనుండు ద్రాక్షారిష్ట, ద్రాక్షాసవ వగైరాలను మధ్యములుగా నిర్ణయించుట అసమంజసమని తెలుపుతూ ఆసవారిష్టములు అన్నియూ మెడిసినల్ అండ్ టాయిలెట్ ప్రిపరేషన్సు [ఎక్సైజ్ డ్యూటీస్] ఆక్టుక్రింద మద్యములుగాని, ఔషధములుగా వర్గీకరించవలసినదిగా ప్రభుత్వము వారిని కోరుచు తీర్మానించిరి. మరియు ఆసవారిష్టములపై రాష్ట్రముల మధ్య వ్యాపారములకొరకై నిర్దేశించిన విస్పిరిట్యునస్ ప్రిపరేషన్సు ఇంటర్ స్టేటు ట్రేడ్ అండ్ కామర్సు ఆక్టు క్రింద విధించిన పర్మిటులు ప్రభుత్వము వారు రాష్ట్రములోపల జరుగు రవాణాలపై విధించుటకూడా అసమంజసము. చట్టవిరుద్ధముఅనితీర్మానించుచూ రాష్ట్రములోపల రవాణాలకు పూర్తి స్వేచ్ఛనివ్వవలసినదిగా ప్రభుత్వము వారిని కోరుచూ తీర్మానించడమైనది.

దిగుమతి లైసెన్సులకు వలయు ఎస్సెన్షియాలిటీ సర్టిఫికెట్ల బోర్డుఫర్ ఆయుర్వేద వారిద్వారా ఇచ్చునటుల ఏర్పాటు చేయవలసిందిగా ప్రభుత్వము వారిని కోరుచూ తీర్మానించిరి.

మాజిక్ రెయిడీస్ అండ్ అబ్జక్షనబుల్ ఎడ్వర్‌టైజ్‌మెంట్సు యాక్టు ఆయుర్వేద ఔషధములకు వర్తింపజేయుటాదనియు, చేసినచో ఆయుర్వేద వైద్యులకు లిటరేజరు పంపుటకు అనుమతి యుండవలసినదిగా ప్రభుత్వము వారిని కోరుచూ తీర్మానించిరి.

డాక్టరు దొలుగూడ రాధాకృష్ణమూర్తి అభినందనలతో సభ ముగిసింది. [స్వ.వి]

గుంటూరు-గుణదల లోని విద్యుచ్ఛక్తి వర్క్‌షాపులు

మూసివేయ బడవని హామీ

హైద్రాబాదు, మే 24

గుంటూరు, గుణదలలోని విద్యుచ్ఛక్తి వర్క్‌షాపుల మూయరాదని ఈ నెల 21న రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు చైర్‌మెన్ శ్రీ జె. వి. నరసింగరావును కలిసి ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు అధ్యక్షులు మఖ్దుమ్ మొహియుద్దీన్ ఎం.ఎల్.సి. ఆంధ్ర రాష్ట్ర విద్యుచ్ఛక్తి ఉద్యోగుల సంఘ అధ్యక్షులు కె.ఎల్. నరసింహం ఎం.పి. కోరారు. వీరు విద్యుచ్ఛక్తి బోర్డు చైర్‌మెన్‌కు ఒక మెమొరాండాన్ని గూడా సమర్పించారు.

విశాఖ, విజయవాడ, నెల్లూరుల లోని పవరుహౌస్‌ల కనీసం రెండు షిఫ్టులనైనా నడిపించాలని ఆ విధంగా ఈ జిల్లాల విద్యుచ్ఛక్తి అవసరాల పూర్తి చేయాలని వీరు శ్రీ నరసింగరావును కోరారు. అందోని గుంతకల్‌లకు తగ్గించిన విద్యుచ్ఛక్తిని పునరుద్ధరించాలని గూడా అభ్యర్థించారు.

విద్యుచ్ఛక్తిబోర్డు చైర్‌మెన్ వీరికి గుంటూరు గుణదలలోని విద్యుచ్ఛక్తి వర్క్‌షాప్‌లు మూసివేయ బడవని విశాఖ, నెల్లూరు, విజయవాడలలోని పవరు హౌస్‌లు రెండు షిఫ్టులు నడుపబడుతవని హామీ ఇచ్చారు.

శ్రీ నరసింగరావు త్వరలో సూపరింటెండింగ్ ఇంజనీర్ల సమావేశం జరుపబడుతుందని తెలిపారు గూడా. రిపైరు చేయబడిన విద్యుచ్ఛక్తిశాఖ పని వారందరు తిరిగి ఉద్యోగాలు చూపబడుతాయని గూడా చెప్పారు.

ఒరిస్సా ముఖ్య మంత్రి

హైద్రాబాద్, మే 24

ఒరిస్సా ముఖ్యమంత్రి మే 25వ తేదీ సాయంత్రము 5 గంటలకు భువనేశ్వర్ నుంచి ప్రత్యేక విమానములో హైద్రాబాదుకు వస్తారు. మే 27వ తేదీ ఉదయము 8-30 గంటలకు ప్రత్యేక విమానములో భువనేశ్వరు వెళ్లుతారు. ఆయన నగరంలో రాజ్ భవన్‌లో మకాం చేస్తారు.

ఉస్మానియా బి. ఎస్సి. (పార్ట్ 1, 2) పరీక్షాఫలితాలు

హైదరాబాదు, మే 24

గత మార్చిఏప్రిల్ నెలలో జరిగిన బి. ఎస్సి. పార్టు 1, 2 పరీక్షలలో ఉత్తీర్ణులయిన వారి క్రమసంఖ్య దిగువ ఇవ్వబడుచున్నవి.

పార్టు ఒకటి

మొదటి తరగతి

5384 95 5720 26 28 33 75 78 88 93 95 99 5801 5985 95 6115 17 6698 6743 7581 91 7675 90 94 97 98.

రెండవ తరగతి

5381 86 87 94 96 99 5402 4 12 17 27 29 32 39 40 42 43 44 5521 22 23 25 26 30 40 45 65 78 99 5623 30 31 32 37 38 39 40 5703 8 9 12 13 14 15 16 18 21 24 25 29 34 36 37 39 40 43 44 47 48 65 68 69 73 76 77 84 85 86 89 91 94 96 97 98 5800 2 87 88 89 90 92 93 94 97 98 99 5910 12 14 15 16 18 21 22 42 54 56 59 61 62 66 68 71 73 79 80 82 83 84 86 87 88 89 90 91 94 97 98 6118 22 29 31 52 56 82 84 98 99 6201 2 61 68 75 6300 15 60 97 6405 6 7 8 6520 24 26 27 28 30 43 44 51 60 66 69 70 77 81 83 85 6600 3 4 16 24 32 33 39 49 51 58 69 77 78 86 90 93 6705 6 16 17 18 41 44 47 6904 13 41 53 63 71 73 7019 21 22 35 46 50 51 71 89 7103 5 13 22 30 32 34 39 41 42 7232 39 41 42 47 53 54 62 7317 85 86 7451 60 62 76 85 7502 3 5 31 36 39 51 54 68 69 70 71 75 85 87 89 93 94 95 98 7604 10 11 12 18 20 25 36 58 66 67 68 69 74 76 78 79 83 84 89 91 92 93 7871 74 8485 86 95.

థాన్ క్లాస్

5382 83 85 88 89 90 91 92 97 5400 1 3 5 6 7 10 15 16 18 19 20 21 22 23 24 25 28 30 33 36 37 38 41 5500 1 2 3 4 5 6 7 9 15 16 18 20 24 27 28 29 37 42 43 44 47 48 49 50 52 53 54 55 56 58 60 61 63 66 67 69 70 73 74 75 76 79 80 81 82 83 84 85 86 87 88 89 90 92 96 97 98 5800 2 3 4 5 7 9 10 12 13 14 17 18 19 20 21 22 33 42 43 46 5705 6 7 10 11 17 19 22 23 30 31 32 35 38 42 45 49 50 51 54 55 56 57 59 60 61 64 66 67 70 74 80 81 82 83 90 92 5891 95 5901 2 8 9 11 13 17 19 26 27 28 29 30 31 34 36 37 39 40 43 45 46 47 49 50 52 55 57 58 64 65 67 69 70 74 76 77 92 93 6116 19 20 21 23 24 25 27 28 30 33 34 36 37 39 41 42 43 44 46 49 50 51 53 54 57 58 59 60 63 64 65 66 67 68 69 70 71 73 75 76 78 80 83 85 86 87 90 92 95 6200 3 4 64 73 76 77 79 80 81 84 87 88 90 92 94 98 6302 3 4 10 11 12 13 14 17 18 22 23 24 25 26 27 28 30 31 34 38 40 45 46 50 52 55 56 57 58 59 61 65 66 68 69 71 73 74 75 80 83 85 86 88 90 93 96 98 6400 4 6521 23 25 29 31 32 33 34 35 36 37 38 40 41 45 46 47 49 50 52 53 54 55 56 58 59 62 63 64 65 67 68 71 73 76 78 79 91 93 94 95 96 97 98 6602 5 6 7 8 9 10 11 14 17 18 20 21 22 23 27 28 30 31 36 38 41 44 45 46 48 50 53 54 55 56 57 59 60 61 63 65 66 67 68 70 71 72 73 74 75 79 80 81 83 84 91 94 95 96 97 99 6700 7 8 10 11 13 14 15 19 20 21 22 23 24 29 30 31 33 34 35 36 38 39 45 46 48 49 50 51 52 54 55 56 59 60 62 6905 6 7 8 9 10 11 12 14 15 17 18 20 21 25 27 29 30 33 34 39 43 44 48 49 56 61 68 75 7025 27 28 29 30 31 32 33 34 38 39 44 45 48 49 63 64 65 66 67 72 73 74 78 81 83 84 85 86 87 88 90 91 93 96 97 98 99 7100 4 6 7 14 15 16 17 18 19 21 23 24 25 26 27 28 29 31 33 35 7230 31 33 34 35 36 37 40 44 45 46 48 49 50 52 55 56 58 60 63 64 65 66 67 69 96 97 98 99 7300 1 2 3 4 5 10 11 13 15 16 18 19 20 21 23 24 25 26 64 65 66 68 69 70 71 75 78 81 82 83 87 88 90 91 92 94 7428 29 30 31 32 33 35 37 39 40 42 43 44 46 48 49 50 52 56 57 58 59 61 70 71 72 77 78 80 83 84 7500 1 4 6 10 11 12 13 30 32 33 34 35 37 38 40 42 43 44 45 46 52 53 55 56 57 59 60 61 62 66 67 73 74 79 80 82 83 86 90 92 96 99 7600 1 3 13 14 15 16 17 21 24 26 27 28 29 30 31 32 35 37 38 39 50 51 52 53 54 57 59 70 71 72 77 80 81 82 95 96 7865 69 70 72 73 8493 98.

కొన్ని సబ్జెక్టులలో ఫెయిలయినవారి నెంబర్లు స్థలాభావంవల్ల ఇవ్వబడలేదు.

పార్టు రెండు (ఆప్షనల్)

మొదటి తరగతి మెరిట్ ప్రకారం:

7719 రామచంద్రన్, వి.

5826 ఎ. జగదీశ్ ప్రసాద్.

6482 6508 6877 7720 7221 5467 6480 6110 7716 6051 8273 7839 6777 5885 6007 7761 5480 7729 7494 6878 5843 7167 7793 7466 5832 6067 5809 7294 6078 5884 5493 5486 6246 6842 5829 6836 5812.

రెండవ తరగతి

5448 49 63 68 71 78 79 82 85 87 89 92 94 95 5656 59 60 61 68 76 82 86 99 5805 6 8 10 18 19 25 51 52 53 59 61 63 64 66 67 69 74 80 81 6001 4 6 9 10 12 14 19 32 33 35 40 42 46 50 63 65 66 68 69 70 71 72 80 88 90 92 93 6102 5 6 7 11 14 6214 17 18 19 23 26 28 32 33 34 35 36 40 42 44 47 57 6416 21 22 31 32 33 38 39 46 47 54 57 60 99 6507 12 6775 92 6800 3 5 7 20 34 40 43 44 51 71 79 90 7153 54 62 65 66 73 77 78 79 82 92 7200 1 3 5 6 10 19 20 26 83 90 93 7328 33 53 55 56 7408 10 11 12 15 63 64 68 93 96 7515 16 21 24 26 7705 7 17 21 48 55 63 64 66 72 82 84 86 91 96 7801 2 4 16 24 27 29 31 32 33 36 40 42 43 44 49 53 59 7999 8099 8109 74 8277 8311 8416 22 24 8503 11 13.

థాన్ క్లాస్

5450 66 76 83 84 88 90 96 99 5652 53 54 58 62 63 67 70 72 73 74 75 79 81 88 90 92 94 96 97 5701 5814 17 20 21 22 24 27 28 30 31 34 35 36 41 49 50 54 56 60 77 79 6002 5 8 17 20 23 25 26 27 30 34 41 44 52 53 54 57 58 61 64 74 75 77 79 81 82 84 85 86 87 89 94 97 6100 8 9 6211 12 13 15 16 20 21 22 24 27 29 37 41 43 45 49 51 56 58 6410 12 18 23 24 35 36 37 44 45 55 59 61 64 70 75 86 93 98 6502 6 14 15 17 19 6770 72 73 84 85 87 88 89 93 99 6801 10 11 18 25 32 37 39 46 47 48 60 68 70 80 84 86 89 93 95 96 98 6901 92 7006 7 9 13 52 58 60 7152 72 74 87 89 91 93 94 96 99 7204 7 8 12 16 17 18 74 76 77 80 81 82 7336 37 43 58 97 98 7400 3 4 5 6 7 9 13 14 16 17 25 27 87 89 90 91 98 7517 18 19 20 22 23 25 7725 27 30 31 44 56 70 75 78 81 99 7803 10 14 18 22 35 50 51 55 56 61 7905 6 10 24 65 8007 8 41 42 45 82 96 8171 73 79 86 89 95 97 8247 50 85 88 8308 9 10 36 94 8400 7 17 21 27 31 33 8507 25.

కొన్ని సబ్జెక్టులలో ఫెయిలయినవారి నెంబర్లు ఇవ్వబడలేదు.

రిగువ నెంబర్లు ఫలితాలు తర్వాత ప్రకటించబడుతాయి.

5920 6055 6935 7000 7348 54 7550 6364 65 76 77 78 88 7605 6 7 8 9 22 23 41 42 43 44 45 46 47 48 60 62 63 64 65 80 85 93 8278 8334 87 96 8412.

హరిజనులకు మెట్రిక్యులేషన్ విద్యానంతర స్కాలర్‌షిప్పులు

న్యూఢిల్లీ, మే 24

గత పది సంవత్సరాలలో షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు జాతులవారు, తదితర వెనుకబడిన తరగతుల విద్యార్థులకు యిచ్చిన మెట్రిక్యులేషన్ విద్యానంతర స్కాలర్‌షిప్పుల సంఖ్య దాదాపు 12 రెట్లు పెరిగింది.

1952-53లో షెడ్యూల్డు కులాల విద్యార్థులకు 3,404 స్కాలర్‌షిప్పులు షెడ్యూల్డు జాతుల విద్యార్థులకు 10,63 స్కాలర్‌షిప్పులూ, తదితర వెనుకబడిన తరగతుల విద్యార్థులకు 1,697 స్కాలరుషిప్పులూ యివ్వబడ్డాయి. 1961-62లో ఆ స్కాలరుషిప్పుల సంఖ్య వరుసగా 47,965, 7,824, 16696లకు పెరిగింది.

ఇక యీ స్కాలరుషిప్పులకు కేటాయించిన మొత్తం రూ. 30.52 లక్షల నుంచి రూ. 340 లక్షలకు పెరిగింది.

ఆర్థిక సోమత, యోగ్యతలతో నిమిత్తం లేకుండా అర్హులైన ప్రతి షెడ్యూల్డుజాతి విద్యార్థికీ మెట్రిక్యులేషన్ విద్యానంతర స్కాలరుషిప్పులను బహూకరిస్తున్నారు. షెడ్యూల్డు కులాల విద్యార్థుల విషయంలో ఆర్థిక స్తోమతను పరిశీలించి యీ స్కాలరుషిప్పులనిస్తున్నారు. తలిదండ్రుల సరాసరి ఆదాయం రూ. 500లకు మించిన సందర్భాలలో మాత్రమే షెడ్యూ

ఏడవ వారం!

హన్నా ఫిల్మ్స్:

"రుస్తుమ్-ఇ-బాగ్‌దాద్"

తా: భారతసింగ్, చంద్రశేఖర్. విజయచౌధరి, పద్మిలాబాను భూపాలి, భగ్ వాన్:

రాయల్-హైదరాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30.

మరియు విజయలక్ష్మి—అప్పర్ సేట. —ప్రకాష్ పిక్చర్స్ విడుదల.

6 వ మహత్తర సంయుక్త వారము!

వాల్లా ప్రొడక్షన్స్:

పరువు ప్రతిష్ఠ

★ ★

కథ స్క్రీన్‌ప్లే డైరెక్షన్: మానాపురం అప్పారావు.

సంగీతం: పెండ్యాల నాగేశ్వరరావు.

సాగర్ హైదరాబాద్ — ప్యారడైజ్ సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30.

మరియు లక్ష్మీ- వరంగల్ — ప్రభాత్- ఖమ్మంమెట్టు

—వాడీ రిలీజ్.

4 వ సంయుక్త వారం

అనుపమ ఫిల్మ్స్:

ఈ దూ జో దూ

-: తెలుగు :-

నిర్మాత, దర్శకత్వం: తిలక్ — సంగీతం: పెండ్యాల

★ జగయ్య, జమున, గుమ్మడి, చదలవాడ, చలం, సూర్యకాంతం, హేమలత, మాలతి, రమణారెడ్డి, * క్రొత్తనటి మణి మాల.

కమల్-హైదరాబాద్ — రాజేశ్వర్-సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30.

2వ వారం శ్రీరామా-వరంగల్ — శ్రీప్రభాత్-నిజామాబాద్

—పూర్ణా పిక్చర్స్ రిలీజ్.

సైన్యంలో చేరి

మాతృభూమికి సేవచేసే

అవకాశం పొందండి

★

విద్యార్హతలనుబట్టి రేడియో ఇంజనీరు, ఎలక్ట్రీషియన్, యంత్ర పరికరాల మెకానిక్, మోటారు మెకానిక్, మోటారు డ్రైవరు, ఫిట్టరు, వెల్డర్, కార్పెంటర్, కమ్మరి, కళాయి పని, గుమాస్తా, స్టోర్ మెన్, ఇతర నిపుణతలేని కార్మికులుగా సైన్యంలో చేరవచ్చు. సికింద్రాబాదులోని క్లబ్ రోడ్డులో 219 నెంబరు గృహంలో క్రొత్తగా రిక్రూటుమెంటు ఆఫీసును ప్రారంభించారు.

వారంలో ఏ రోజైనా ఉ॥ 8—00 గంటలనుంచి సాయంత్రం 6—00 గంటల వరకు ఆఫీసరు ఇన్ఛార్జి, క్యాప్టెన్ యన్. యన్. జంబోట్కర్‌ను సంప్రదించవచ్చు.

హయిద్రాబాదు, రెడ్ హిల్స్‌లోని కాన్సరు ఆసుపత్రిలోనూ, రేడియో సంస్థలోనూ రిక్రూటింగ్ కేంద్రాన్ని తాత్కాలిక సమాచార కేంద్రాన్ని నెలకొల్పడం జరుగుతుంది. ఈ కేంద్రంకూడా రోజూ ఉదయం 8-00 గంటలనుంచి పనిచేస్తుంది.

తపు వృత్తి పనివారికి సైన్యమే ఉచితంగా శిక్షణ ఇస్తుంది. అంతేగాక భోజనం, వసతి, దుస్తులు ఉచితంగా ఇవ్వబడతాయి. రెండు నెలల నెలవు, స్వస్థలానికి రాకపోకల ఖర్చు ఇవ్వబడతాయి. శిక్షణ కాలంలో యన్. యన్. సి. మెట్రిక్‌కి నెలకు రు. 77.50లు ఇతరులకు నెలకు రు. 62.50 చొప్పున ప్రారంభ వేతనం ఇవ్వబడుతుంది.



హైద్రాబాద్-ఎ

ఆదివారం. మే 26

405.4 మీ (740 కిలో సై)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-45 భక్తిరంజని, (విజయవాడ నుండి రిలే). 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 ప్రస్తుతాంశం, 7-20 సంగీత శిక్షణ, 7-30 అమరవాణి, 7-45 ఎస్.వి. దేశ్‌పాండే: ఖయాల్ ఎస్. నరహరి: తబ్లా, 8-00 ఆం-వా, 8-15 దేశభక్తి పాటలు, 8-30 సుబ్బన్న సంగీత్, 8-45 పిల్లలకుపాటలు, 9-00 బచ్చాలేలియే, 9 30 క్లాసిక్ టేట్: నిలయవిద్వాంసుడు, 9-45 శతమం ఆరి, 10-00 సంగీతకచేరి, 11-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 చిత్రజాలి, 1-00 రంగనల్లి, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 ప్రాదేశిక సుగమ సంగీత్, 2-10 ఉ-వా, 2-20 బాలవినోదము, 3-00 కిన్నెరసాని (విశ్వనాథ సత్యనారాయ పాటల నాధారంగా), 4-00 ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 నగరవాణి, 7-00 తె-వా, 7-15 ఉర్దూ కార్యక్రమం, 7-30 హైద్రాబాద్ బివలె, 8-00 చిత్రసీమ, 8-30 ఆంగ్లములో, 8-40 ఎస్.వి. దేశ్‌పాండే ఖయాల్ ఎస్. నరహరి తబ్లా, 8-55 ఆంగ్లంలో, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 ఢిల్లీనుండిరిలే, 9-45 వి.ఆర్. ధనం: అన్నమాచార్యుల కీర్తనలు, 10-00 ఎస్.వి. దేశ్‌పాండే: ఖయాల్ ఎస్. నరహరి: తబ్లా, 10-30 ఆం-వా 10-35 ప్రసార సమాప్తి.

ఐక్యరాజ్యసమితి ఆర్థిక పరిస్థితి

తన ఆర్థిక చిక్కులకు తక్షణ పరిష్కారములనూ దీర్ఘకాలిక పరిష్కారములనూ అన్వేషించేందుకు ఐక్యరాజ్యసమితి సర్వసభ ఈ నెలలో సమావేశం కాగోతున్నది. గత రెండు సంవత్సరాలలో విశేషించి కాంగోలో సమితి బాధ్యతలు పారంభమైనప్పటి నుంచీ మరియెక్కువయినవి డబ్బుఇబ్బందులు. ఇప్పుడు 11,20,00,000 డాలర్లు అప్పుఉన్నది. ఐక్యరాజ్యసమితికి డబ్బు లేకపోతే ప్రపంచశాంతి రక్షణ బాధ్యతను ఐక్యరాజ్యసమితి నిర్వర్తించడం సాధ్యంకాదు.

ఇప్పటి పనులన్నింటినీ ఇకముందు కూడా ఐక్యరాజ్య సమితి కొనసాగించాలి- అంతేకాదు శాంతికి ఇకముందు ఏర్పడే ఇడరలను నివారించే స్థితిలో సమితి ఉండాలని చాలా రాజ్యాలు అభిలషించుతున్నవి.

చైతన్యయుత దౌత్య విధానం సమితి ఆశయమని స్వర్గీయ డాగ్ హామర్‌షెల్డు ఊహించారు. దివాలా స్థితిలో ఉన్న సమితి అంత ప్రయోజనకరముగా పనిచేయలేదుకదా. ప్రత్యేక సమావేశములో యీ సమస్యను పరిశీలించి అవసరమయ్యే డబ్బు సమితికి అభించే గట్టియేర్పాట్లు సమితి లో సభ్యత్వంగల రాజ్యాలు చేయవలసి ఉంటుంది.

శాంతి పరిరక్షణ పనులకు సమితి చేసే ఖర్చులను సభ్యులందరూ న్యాయముగా భరించేందుకు దోహదపడే పథకం ఈ ప్రత్యేక సమావేశములో రూపొందుతుందని బ్రిటిష్ ప్రజలు ఆశిచుతున్నారు. ఇటీవలి సంవత్సరాలలో చాలా కొత్తరాజ్యాలు ఐక్యరాజ్యసమితిలో చేరినవి. సమితి పనులకు అయ్యేఖర్చుకు చాలా కొంచెం డబ్బుమాత్రమే ఇవ్వగల రాజ్యాలు చాలా ఉన్నవి. ఎంతో కొంత ప్రతి రాజ్యమూ యివ్వవలసినదే. అయితే ఆయా రాజ్యాల స్థోమతను దృష్టిలో పెట్టుకుని సమితికి అవి చెల్లించవలసిన డబ్బును నిర్ణయించడం సమంజసము.

ఇటువంటి సమరస దృష్టి లేకుండా, సభ్యులలో యెక్కువమంది ఆమోదముతో చేసిన నిర్ణయంపట్ల ఆక్షేపణ కారణముగా, యెక్కువ మొత్తాలు విరాళముగా ఇవ్వగల రాజ్యాలు అసలు ఏమీ ఇవ్వకపోవడం అన్యాయం- సమితికి చేటుఅని బ్రిటిష్‌వారి అభిప్రాయము. ఇట్టిరాజ్యాలు సమితి ఖర్చులను భరించకపోగా సమితి విధానాలను నిర్దేశించే హక్కును, లేదా సమితి చర్యలను నిలుపుచేసే హక్కును చలాయించాలని గుర్తించడం అన్యాయం కాదా?

సిఫార్సులు; శాంతి పరిరక్షణ చర్యలకు కావలసిన డబ్బును సంతరించే పద్ధతుల పరిశీలనకు నియుక్తమయిన సంఘము నిపేదిక ఈసమావేశములో పరిశీలనకువస్తుంది. తక్షణ్రవముగా రూపొందించిన సిఫార్సులను అంగీకరించలేకపోయినది యీ సంఘము. కానీ కొన్ని సూత్రాలను సూచించినది. సమితి పనులకు అయ్యే ఖర్చులను భరించవలసిన బాధ్యతసభ్యులందరికి ఉన్నదనేది మొదటి సూత్రం. తమలో తమకు ఏకాభిప్రాయం కుదరలేదు కనుక తమ సిఫార్సులను సమితి సర్వసభ చర్చించి ఆర్థిక సమస్యల పరిష్కారానికి దోహదపడే సిఫార్సులను స్వీకరించవలసినదిగా ప్రత్యేక సమావేశాన్ని కోరినారు.

రెండు సంవత్సరాల క్రిందట సర్వసభ నియమించిన కార్యనిర్వహణ ఉపసంఘం సమితి ఖర్చుల సమస్యను అంతర్జాతీయ న్యాయస్థానానికి తీసుకువెళ్ళనది. సమితి సాధారణ ఖర్చులవలెనే మధ్య ప్రాచ్యములో నూ కాంగోలోనూ సమితికి అయిన ఖర్చులను భరించవలసిన బాధ్యత సభ్యులందరికీ కలదని నిర్ణయించినది అంతర్జాతీయ న్యాయస్థానం.

ఏ రాజ్యం ఏంతఖర్చు భరించాలి? అనే వివరాలను తయారు చేయడానికి 21 రాజ్యాల ప్రతినిధులతో ఇప్పటి ఉపసంఘాన్ని ఎక్కువమంది ఆమోదముతో సమితి సర్వసభ 2 రాజ్యాల ప్రతినిధులతో నియమించినది. వీరు అమలులోఉన్న భద్రతాసంఘం ఆమోదము పొందకుండా యీ ఖర్చులను సమితి సభ్యులు భరించాలనడం సమంజసం కాదన్న రష్యా వాదనను తోసిపుచ్చినదిసర్వసభ.

(ఎలిసబత్ బార్కర్)

హైద్రాబాద్-బి

89.42 మీ (3355 కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

8-00 హైద్రాబాద్ ఎవలె, 8-30 కె. పుష్ప వి. బి. కనకదుర్గ: వయొలిన్ ఎ. వెంకటేశ్వరరావు: మృదంగం, 9-00 ప్రసారసమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 12-30 హైద్రాబాద్ ఎవలె, 2-00 ఎన్. కేశి ఎన్. రమణి: వేణువు, 2-30 హైద్రాబాద్ ఎవలె 4-00 ప్రసారసమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాద్ ఎవలె, 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 వాద్యగోష్ఠి: నిలయవిద్వాంసులు, 8-00 హైద్రాబాదు ఎవలె, 9-15 ఆంగ్లములో, 9-30 హైద్రాబాద్ ఎవలె, 10-00 సంగీతామృతం: చిన్నూర్ సుబ్రహ్మణ్యశిష్యులు, 10-30 హైద్రాబాద్ ఎవలె, 10-35 ప్రసారసమాప్తి

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 ప్రసారవిశేషాలు, 6-45 భక్తిరంజని, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 నేటివిశేషం, 7-20 సంగీతశిక్షణ, 7-30 అమరవాణి (హైద్రాబాద్ నుండి రిలే), 7-45 త్యాగరాజకృతి సమాన్నాయం, 8-15 దేశభక్తి గీతాలు, 8-30 పాలవెల్లి, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-00 కోకా సత్యవతి, 1-00 రంగవల్లి (హైద్రాబాదు నుండి రిలే, 1-40 హిం- వా, 1-50 తె-వా, 2-00 ప్రసారసమాప్తి.

3-00 కిన్నెరసాని సంగీతగూపకం (హైద్రాబాద్ నుండి రిలే), 4-00 ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 ఆర్.వి. శ్రీకంఠన్, 8-00 రాధారుక్మిణీదేవి సంగీత రూపకము రచన: కరుణశ్రీ, 8-30 ఆంగ్లములో, 8 40 ఫిల్మ్‌సంగీతం, 8-55 ఆంగ్లంలో, 9-00 ఆం-వా, 9-15 ఆంగ్లంలో, 9-30 (ఢిల్లీనుండి రిలే, 9-45 లలితసంగీతం: ఆర్. బాల సరస్వతి, 10-00 కోకాసత్యవతి, 10-20 ఆం-వా, 10-25 ప్రసార సమాప్తి.

శాస్త్ర పరిశోధకులకు వేసవి పాఠశాలలు

న్యూఢిల్లీ, మే 24

జమ్ము,కాశ్మీరు రాష్ట్రసర్దార్-ఇ-రియాసత్ డా॥ కరన్‌సింగ్ నేడు శ్రీనగరులో ఇంజనీరింగు శాస్త్ర తొలి వేసవి పాఠశాలకు ప్రారంభోత్సవం జరుపుతారు.

కేంద్ర శాస్త్రపరిశోధనల, సాంస్కృతిక వ్యవహారాలశాఖ ఉపమంత్రి డాక్టరు ఎస్. ఎస్. దాస్ యీ సదర్భంలో ఏర్పాటుచేయబడిన సమావేశానికి అధ్యక్షతవహిస్తారు.

తాము జరిపిన పరిశోధనలను గురించి చర్చించి, భావి పరిశోధనా కార్యక్రమాన్ని రూపొందించుకునేందుకు ప్రముఖ భారత విజ్ఞానులకూ, ప్రతిభావంతులైన శాస్త్ర పరిశోధకులకూ అవకాశం కల్పించే గుర్తుగాను కేంద్ర శాస్త్రపరిశోధనల, సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వశాఖ యీ యేడాది మే జూన్ నెలలలో నాలుగు వేసవి పాఠశాలలను ఏర్పాటుచేస్తోంది.

శ్రీనగరులో ఏర్పాటుచేసిన ఇంజనీరింగు శాస్త్ర వేసవి పాఠశాల భర్గపూర్‌లోని భారత సాంకేతిక విజ్ఞాన సంస్థ డైరెక్టరు, డాక్టరు ఎన్. ఆర్. సేన్‌గుప్తా దర్శకత్వంక్రింద వచ్చేనెల 8వ తేదీవరకూ నిర్వహించబడుతుంది.

రెండవ వేసవిపాఠశాలను డల్‌హౌసీలో శాస్త్ర, పారిశ్రామిక పరిశోధనల సమితి డైరెక్టరు జనరల్, డా॥ ఎస్. జాకీర్ హుస్సేన్ ప్రారంభిస్తారు. పోలిమెర్ల రసాయనశాస్త్ర పరిశోధనలను గురించి యిక్కడ చర్చ జరుగుతుంది. భౌతిక రసాయనశాస్త్ర ప్రొఫెసర్ శ్రీ శాంతి ఆర్. పాలిట్ (జాదవపూరు) దర్శకత్వంక్రింద యీ పాఠశాల వచ్చేనెల 11వ తేదీవరకూ నిర్వహించబడుతుంది.

మద్రాసు రాష్ట్ర పారిశ్రామిక మంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్ కొడైకెనాలులో వచ్చేనెల 2వ తేదీన మూడవ వేసవి పాఠశాలకు ప్రారంభోత్సవం జరుపుతారు.మద్రాసులోని గణితశాస్త్రాల సంస్థ డైరెక్టరు. డా॥ అల్లాది రామకృష్ణన్ దర్శకత్వంక్రింద యీ పాఠశాల జూన్ 15వ తేదీ వరకూ నిర్వహించబడుతుంది, "హైఎనర్జీ ఫిజిక్సు" పరిశోధనలపై యీ పాఠశాలలో చర్చ జరుగుతుంది.

సిమ్‌లాలో ఏర్పాటు చేసే నాల్గవ వేసవి పాఠశాలకు కేంద్ర శాస్త్రపరిశోధనల. సాంస్కృతిక వ్యవహారాల మంత్రి ప్రొఫెసరు హుమాయూన్ కబీరు ప్రారంభోత్సవం జరుపవచ్చు.

భారత ప్రభుత్వానికి భూగర్భశాస్త్ర విషయాల సలహాదారైన డాక్టరు డి. ఎన్. వాడియా దర్శకత్వంక్రింద యీ పాఠశాల వచ్చేనెల 15వ తేదీనుంచి 26వ తేదీవరకూనిర్వహించబడుతుంది.

ఈ నాల్గు వేసవి పాఠశాలలలోనూ పాల్గొనేందుకు వివిధ విశ్వవిద్యాలయాలూ, పరిశోధనాసంస్థలకూచెందిన దాదాపు 80 మంది ప్రముఖ విజ్ఞానులకూ, పరిశోధకులకూ, కేంద్ర శాస్త్ర పరిశోధనల. సాంస్కృతికవ్యవహారాల మంత్రిత్వశాఖ ఆహ్వానాలు పంపింది.

కేంద్ర శాస్త్ర పరిశోధనల. సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వశాఖ వేసవి పాఠశాలలను ఏర్పాటుచేసే అచారాన్ని తొలిసారిగా 1959లో ప్రవేశపెట్టింది. 1959 మే, జూన్ నెలలలో ముస్సోరీలో సైద్ధాంతిక భౌతిక విజ్ఞానంలో తొలివేసవి పాఠశాలను నిర్వహించారు.

1960 జూన్‌లో డార్జిలింగ్‌లో రెండవ వేసవి పాఠశాల నిర్వహించబడింది. వృక్ష శాస్త్ర పరిశోధనలను గురించి ఆ పాఠశాలలో చర్చ జరిగింది

1961లో నాల్గు వేసవి పాఠశాలలూ, 1962లో మరో నాల్గు పాఠశాలలూ నిర్వహించబడ్డాయి.

విప్లవానికి యుద్ధమే అవసరంలేదు

సోవియట్ ప్రజలు యుద్ధాన్ని కోరడంలేదని కృశ్చేవు ప్రకటన

మాస్కో, మే 24

క్యూబా ప్రధాని ఫిడెల్ కాస్ట్రో గౌరవార్థం నిన్న క్రెమిలిన్‌లో ఇచ్చిన విందులో సోవియట్ ప్రధాని కృశ్చేవు గూఢంగా చైనాను విమర్శించారు.

ఎవరయినా నిస్సహాయికయి యుద్ధమే శరణ్యమని తలుస్తే అది పొరపాటని యుద్ధంవల్ల శ్రామికప్రజలు చనిపోవాల్సి వస్తుందని, కృశ్చేవు అన్నారు. "మార్క్సిజం లెనినిజం పద్ధతుల్లో యుద్ధం అవసరం లేకుండానే విప్లవాన్ని సాధించవచ్చు నన్నారు వీరు.

సామ్రాజ్యవాదాన్ని యుద్ధము వల్ల నిర్మూలించలేము, మన ప్రజలు యుద్ధాన్ని వాంఛించడంలేదు, యుద్ధ శిబిరాలపై మన విధానాన్ని నిర్మించడాన్ని కమ్యూనిస్టులు వాంఛించరు అని కృశ్చేవు ప్రకటించారు.

రెండుఅద్దాల ఏరియల్

రెహాన్, మే 24

అర్మీనియన్ శాస్త్రవేత్తలు రేడియో- ఖగోళ పరిశోధనలకయి రెండు అద్దాలతో కూడిన పెద్ద ఏరియల్‌ను రూపొందించారు. మామూలు టెలిస్కోపులద్వారా కనుపించదని దృశ్యాలను దీని సాయంతో చూడవచ్చును.

"గ్రహణశక్తిలో దీనికి మించిన పరికరం ప్రపంచంలో వేరొకటి ఉండబోదని" శాస్త్రవేత్తలనమ్మకం. అటోమేటిక్ కంట్రోలుతో పనిచేయడ వల్ల దీనిసాయంతో ఆకాశంలో రేడియో తరంగాలను ప్రసరిస్తూ కదిలేగోళాన్ని దేనినయినా చాలసేపు సరిగ్గా పరిశీలించడానికి వీలవుతుంది.

సంబల్‌పూర్‌లో కొత్త మీడియం వేవ్ ట్రాన్స్‌మిటర్

న్యూఢిల్లీ, మే 24

సంబల్‌పూర్‌లో నెలకొల్పిన కొత్త మీడియం వేవ్ ట్రాన్స్‌మిటర్ యీనెల 26వ తేదీన పని ప్రారంభిస్తుంది, ఆకాశవాణి ప్రసార సౌకర్యాల విస్తరణ కార్యక్రమంక్రింద యీ ట్రాన్స్‌మిటరు నెలకొల్పబడింది.

ఒరిస్సారాష్ట్రానికంతటికీ యిప్పుడు కటక్‌లో ఒకటే ట్రాన్స్‌మిటర్ వుంది. సంబల్పూరులో క్రొత్త రేడియోను ఏర్పాటుచేయడంవల్ల ఒరిస్సా రాష్ట్ర వాయువ్య ప్రాంతానికి ప్రసార సౌకర్యాన్ని విస్తృతం చేయవీలవుతుంది. 348.8 మీటర్లపై యీ కొత్త ట్రాన్స్‌మిటరు పనిచేస్తుంది జనవరిలో [illegible] ఇదేరోజు కొత్తగా ఒక ట్రాన్స్‌మిటరును ఏర్పాటుచేశారు.

ఎలిక చర్లకు విద్యుత్ సౌకర్యాల విస్తరణ

హైదరాబాదు, మే 24

మహబూబ్‌నగరం జిల్లా షాదునగరు తాలూకాలోని చిన్న ఎలికచర్ల గ్రామంలో సుమారు రు.38,780 వ్యయంతో 19 వ్యవసాయ సర్వీసులకు, 3 పారిశ్రామికసర్వీసులకు, 20 ఇండ్లకు, 10 వీధి దీపాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయడానికి సంబంధించిన ప్రతిపాదనను విద్యుచ్ఛక్తి ప్రాజెక్టుల చీఫ్ ఇంజనీరు ఆమోదించారు.

గ్రామదాన, భూదాన గ్రామాలలో సహకార సంఘాలు

హైదరాబాద్, మే 24

రాష్ట్రంలోని గ్రామదాన భూదాన గ్రామములందు సహకార సంఘాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వము ఒక కార్యక్రమాన్ని రూపొందించినది. దేశవ్యాప్తముగా ఇట్టి గ్రామదాన భూదాన గ్రామాలందు సహకార సంఘాల స్థాపనకు కేంద్రము ప్రభుత్వం కోటి రూపాయల కేటాయించింది. ఈ మొత్తము 1963-64 ఆర్థిక సంవత్సరంలో ఖర్చు పెట్టబడుతుంది- దీనిలో రు.8 లక్షలు ఆంధ్రప్రదేశ్‌కు లభిస్తాయి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సాంకేతిక విద్యాశాఖ

మద్రాసు-1, బ్రాడ్వేలోని రీజనల్ ప్రింటింగ్ స్కూలులో రిజర్వుచేసిన సీట్లలో 1962-64వ సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్‌నుంచి అభ్యర్థులకు ప్రవేశం.

మద్రాసు-1, బ్రాడ్వేలోని రీజనల్ ప్రింటింగ్ స్కూలులో ఆంధ్రప్రదేశ్ కొరకు రిజర్వుచేసిన సీట్లలో ప్రవేశానికై ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవాస్తవ్యులైన తగు అర్హతలుగల అభ్యర్థులనుంచి నిర్ణీత ఫారాలలో దరఖాస్తులు కోరబడుతున్నాయి. దరఖాస్తు ఫారాలను హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ సాంకేతిక విద్యాశాఖా డైరెక్టరు కార్యాలయమునుంచి పొందవచ్చును. వీటి కొరకు వ్రాసేవారు కనీసం 4 అం. × 9 అం.ల పైబడగల కవరుపై 15 న.పైసల విలువగల తపాలా బిళ్ళలు అంటించి, స్వంత చిరునామాతోవాని పంపాలి. పార్టుటైమ్ ఫుల్‌టైమ్ కోర్సుల కొరకు వేరు వేరు దరఖాస్తు ఫారాలు వున్నాయి కాబట్టి ఫారాలకొరకు వ్రాసేవారు తమ లేఖలో తమకు ఏ కోర్సుకు దరఖాస్తు కావాలో దానిపేరు మొదలైన వివరాలు తెలియచేయాలి. ఫారాల కొరకు వ్రాసేజాబులు స్వంత చిరునామాగల స్టాంపులు అంటించిన కవరుతో లేకుండా వున్నా లేదా 1962 జూన్ 15వ తేదీ తరువాత చేరినా పరిశీలించబడవు. దరఖాస్తు ఫారాలను పూరించి అవసరమైన పత్రాలతో ఆతవరకు 1962 జూన్ 15వ తేదీవాటికి ఈ కార్యాలయంలో దాఖలు చేయాలి.

2. కోర్సుల పేర్లు.	అర్హతలు.
1. డిప్లొమా కోర్సులు.	
1.) లెటర్ ప్రెస్ గ్రూప్ - 3 సంవత్సరాలు ఫుల్ టైమ్.	జనరల్ లేక కాంపోజిట్ మాథ్స్‌తో ప్రీ అకడమిక్ కోర్సు లేక ప్రీ టెక్నాలాజికల్ కోర్సు ఎన్నికచేసి వుండి ఎస్. ఎస్. ఎల్. సి. లో ఉత్తీర్ణులై వుండాలి.
2.) లెటర్ ప్రెస్ గ్రూప్ - 5 సంవత్సరాలు- పార్టుటైమ్.	
(3.) లిథోగ్రాఫిక్ గ్రూప్ - 3 సంవత్సరాలు- ఫుల్ టైము.	విశ్వవిద్యాలయ కోర్సులలో ప్రవేశం పొందడానికి అర్హత కలిగి వుండాలి.
	పార్టుటైమ్ డిప్లొమా కోర్సుకు దరఖాస్తు చేసేవారు పై అర్హతలు కలిగి వుండడమే గాక ఎప్రెంటిస్ సంస్థలో వాస్తవంగా అప్రెంటిస్ లేదా ఉద్యోగి అయి వుండాలి.
2. సర్టిఫికెటు కోర్సులు. (ప్రతిటి 3 సంవత్సరాల పార్టుటైమ్ కోర్సు)	
1. హాండ్ కంపోజిషన్	పార్టుటైమ్ సర్టిఫికెటు కోర్సులలో ఈ పరిక్రమలో పనిచేస్తున్న అప్రెంటిస్‌లను, జూనియర్ టర్నర్‌మన్‌లను చేర్చుకుంటారు. అయితే అభ్యర్థులకు లెక్చర్లను అర్థం చేసుకోగల గ్రహణశక్తి తగు ఆంగ్లభాషా పరిజ్ఞానం వుండాలి.
2. లినో, ఇంటర్ టైప్	
3. లెటర్ ప్రెస్ ప్రింటింగ్	
4. బైండింగ్, ప్యాకింగ్	
5. లిథోగ్రాఫిక్ ప్రింటింగ్	
6. లిథోగ్రాఫిక్ స్టోన్, ప్లేట్ మేకింగ్	
7. ఫొటో ఎన్‌గ్రేవింగ్	
8. కెమెరా ఆపరేషన్	
9. లిథోగ్రాఫిక్ ఆర్టువర్క్.	

గమనిక :- తడవకు ఒక కోర్సును మాత్రమే అభ్యసించడానికి వీలుంటుంది.

8. వయః పరిమితి.

(అ) ఫుల్ టైమ్ డిప్లొమా కోర్సులో ప్రవేశానికై అభ్యర్థి వయస్సు- వారు ఎస్. ఎస్. ఎల్. సి. పాసైనవారైతే ప్రవేశం పొందే సంవత్సరంలో జూలై మొదటి తేదీ నాటికి 15 సంవత్సరాలకు తగ్గకుండా 20 సంవత్సరాలకు మించకుండా వుండాలి. ఉన్నత విద్యార్హతలు గల అభ్యర్థులవిషయంలో గరిష్ఠ వయఃపరిమితి 21 సంవత్సరాలు, నిమ్నజాతులు, నిమ్నతెగలకు చెందిన అభ్యర్థుల విషయంలో వయఃపరిమితి 8 సంవత్సరాల మేరకు పొడిగించబడుతుంది.

పార్టుటైమ్ డిప్లొమా కోర్సులో ప్రవేశానికై ముద్రణ పరిక్రమలో రెగ్యులర్‌గా పనిచేస్తున్న ఉద్యోగస్తుల విషయంలో వారి పూర్తి రెగ్యులర్ సర్వీసు కాలం మేరకు 5 సంవత్సరాలకు మించకుండా వయః పరిమితి సడలించబడుతుంది.

(ఆ.) సర్టిఫికెటు కోర్సులలో ప్రవేశానికై వయఃపరిమితిలేదు.

4. ట్యూషను ఫీజు.

(అ.) డిప్లొమా కోర్సులు:- సంవత్సరానికి రు. 120/లు. ఈ మొత్తాన్ని రెండు సమాన వాయిదాలలో చెల్లించాల్సి వుంటుంది. కాషన్ డిపాజిటు, స్పెషల్ ఫీజులు అదనం.

(ఆ.) సర్టిఫికెటు కోర్సులు:- సంవత్సరానికి రు. 80/-లు. ఈ మొత్తాన్ని రెండు సమాన వాయిదాలలో చెల్లించాల్సి వుంటుంది. కాషన్ డిపాజిటు, స్పెషల్ ఫీజులు అదనం.

5. అర్హులైన అభ్యర్థులకు కొందరికి స్కాలర్ షిప్పులు ఇస్తారు.

6. సక్రమంగా లేని దరఖాస్తులను, నిర్ణీత గడువు తరువాత చేరిన దరఖాస్తులను పరిశీలించరు.

(సం.) టి. ఆర్. దాస్

సాంకేతిక విద్యాశాఖ డైరెక్టర్ ఇన్‌ఛార్జు

ఆంధ్రప్రదేశ్, హైద్రాబాద్.

4 వ సంయుక్త వారం

బి. ఆర్. ఫిల్మ్స్:

గుమ్‌రాహ్

నిర్మాత, దర్శకుడు: బి. ఆర్. ఛోప్రా. — సంగీతం: రవి.

తా: అశోక్‌కుమార్, మాలాసిన్హా, సునిల్‌దత్, శశికళ, నానాపాల్సీకర్.

నిరాశచెందక వెంటనే సీటీస్టు బుక్ చేసుకోండి.

దిల్‌షాద్ హైదరాబాద్ — అజంతా సికింద్రాబాద్

ఆటలు: 3-15, 6-30, 9-30.

ఉచిత ప్రవేశములు చెల్లవు.

మరియు గుల్జార్ — వరంగల్.

—మూవీస్ ప్రయివేట్ లిమిటెడ్ విడుదల

పుష్టికరమైన ఆహారానికై వంట పద్ధతులు

సలహాలిచ్చే ఆదర్శ కేంద్రం

బెర్లిన్, మే 24

పుష్టికరమైన పదార్థాల గురించి సలహాలు యిచ్చే సంస్థవారు పరిశోధనలు చేసి ఇతరులకి సలహాలివ్వడం కోసం ఆదర్శప్రాయమైన వంటశాల ఒకటి బెర్లిన్‌లో ఏర్పాటు చేశారు. దీనివల్ల ఆ నగరంలో గృహిణులకి, వంటవారికి, వైద్యనిపుణులకీ, పుష్టికరమైన పద్ధతులలో రుచికరమైన వంటల గురించి సలహా సహాయాలు లభిస్తున్నాయి. ఆరోగ్యకరమైనభోజన విషయాల గురించి తెల్పిన నిపుణులు రోజుకి 11 గంటల సేపు యీ కేంద్రంలో పరిశోధనలు జరిపి ప్రజలకి కొత్త రకాల వంటలు, పిండివంటలు గురించి సలహాలిస్తారు.

దీనిలో పుష్టికరమైన పదార్థాల గురించి బోధించడానికి ఒక పాఠశాల ఉంది. ఆచరణలో నేర్చుకోడానికి యీ వంటశాల ఉపయోగపడుతుంది.

1948 వ సంవత్సరంలో జర్మనీపై ఆర్థిక ఆంక్షలు విధించినప్పుడు. పుష్టికరమైన ఆహారం గురించి ప్రయోగ చర్యలు సాగించడంకోసం యీ సంస్థ ఏర్పాటు చేశారు. అప్పట్లో దేశంలో లభించిన కొద్ది సరుకులలోనూ రకరకాల వంటకాలు తయారు చేయడానికి యీ కేంద్రం స్థాపించారు.

జర్మనీలో నేడు మనం పనికి రావనుకునే దూలగొండ, బలుసు మొదలైన కొన్ని పదార్థాలని రుచికరమైన వంట పదార్థాలుగా మార్చామే కాక పుష్టికరమైనవని కనుగొన్నారు. (గ్లోబల్)

ఇండియాకు సైనిక సహాయం

అట్టావా, మే 24

భారతదేశానికి పాశ్చాత్యరాజ్యాలు ముఖ్యముగా కెనడా ఇస్తున్న సైనిక సహాయంవల్ల శాంతిభద్రతలు పెరుగలవన్న అభిప్రాయాన్ని గతరాత్రి నాటో మంత్రిమండలి సమావేశంలో కెనడావిదేశాంగమంత్రి పాల్ మార్టిన్ తెలిపారు.

భరణి పిక్చర్స్

చలన చిత్రోత్సవం

రీగల్ - హైదరాబాద్.

ఆటలు: 2-30, 6-30, 9-30

నేడు

చండీరాణి

26-5-63, 27-5-63

బాటసారి

—నవయుగ.

ప్రతి తెగుళ్లు నివారణకు సుకుసూత్ర పద్ధతి

న్యూఢిల్లీ, మే 24

ప్రతి పంటను పాడుచేసే పాచి తెగులు, ఇతర పురుగు తెగళ్ళను నివారించే సుకుసూత్ర పద్ధతి ఒకటి ఈ నెల 22న వాషింగ్టన్‌లో ఒక అంతర్జాతీయ గోష్ఠిలో వివరించబడింది. ఆర్థిక, శేమ అనువులను గురించి ఈ గోష్ఠి జరుగుతున్నది.

15 దేశాల ప్రతినిధులు పాల్గొంటున్న ఈ సమావేశంలో అమెరికన్ పరిశోధన కేంద్రస్టోన్ విల్)పు శాస్త్రజ్ఞులు ఈ పద్ధతిని గురించి చెబుతూ, దట్టంగాఉన్న ఆకులు ఒక పద్ధతిలో క్రుంచి వేసినట్టయితే మూరు శాతం ఎక్కువ గాలి వెలుతురు తగులుతుందని అందువల్ల ఆర్థిక తగ్గి తెగుళ్లకు అవకాశం సన్నగిల్లుతుందని అన్నారు.

ఓ. పాచ్. న్యూటన్; జె.వి. వైట్; ఇ.బి. విలియమ్‌సన్ అనే ఈ ముగ్గురు అమెరికన్ శాస్త్రజ్ఞులు తాము స్టోన్ విల్ పరిశోధన కేంద్రంలో జరిపిన పరిశీలనలనుబట్టి ఇట్లా ఆకులిరిచివేయటం వల్ల వాతావరణాన్ని బాగా మార్చటం సాధ్యమని తేలిందన్నారు. ఇదువల్ల శేమఅరటం రెట్టింపు అయిందనీ, ఆర్థిక 10 శాతందాకా తగ్గిందనీ తెలిపారు.

వారితో కూడా ఈక్రింది సంగతులుకూడా చెప్పారు:

పాచి తెగులు, పురుగువల్ల ప్రతి పంట 12 శాతం దాకా తగ్గుతుంది. ప్రతి నాణ్యం సగానికి సగం తగ్గిపోతుంది.

ఈ శేమవల్ల పంటమీదఉన్న ప్రతికే గాక, శేమఉండగా విరిచిన ప్రతికి కూడా చెరుపు చేస్తుంది.

ఆ శేమ తగ్గించినప్పుడుపంటనాణ్యం పెరుగుతుందనీ, ప్రతి మరపట్టటంలో అయ్యే ఖర్చులు తగ్గుతవనీ శాస్త్రజ్ఞులు తెలిపారు.

రసజ్ఞానాన్ని గురించి గ్రంథాలు

మాస్కో, మే 24

ఇటీవల సోవియట్ దేశంలో రసజ్ఞానాన్ని గురించి చాలా గ్రంథాలు వెలువడ్డాయి. మేధావులేకాకుండా కార్మికులు, కర్షకులు, విద్యార్థులూ కూడా రసజ్ఞాన సమస్యలపట్ల చాలా ఆసక్తిని చూపుతున్నారు.

బెలిక్ అనే పండితుడు రచించిన "సమకాలికదశలో రసజ్ఞానం" అనే గ్రంథం వాటిలో ఒకటి. జీవితాన్ని వాస్తవికముగానూ సుందరముగానూ చిత్రించాలనేది సోవియట్ కళకు ప్రధాన లక్ష్యమని ఆయన వ్రాశారు

తసలోవ్ రచించిన "వాస్తుశిల్పకళ కమ్యూనిజం" అనే గ్రంథంలో రచయిత ముప్పుందు 20 ఏళ్ళలో సోవియట్ నగరాలెలా వుంటాయో వ్రాశారు; వాస్తుశిల్పానికి చిత్రకళ శిల్పకళలతోగల సన్నిహిత సంబంధాన్ని విశదీకరించారు.

14 వ సంయుక్త వారం!

నిర్మాత: డి. మధుసూదనరావు బి. ఏ.

దర్శకుడు: ఆదుర్తి సుబ్బారావు

దీపక్ — హైదరాబాదు — ఆటలు: 2-30, 6-00, 9-30.

అంజలి — సికింద్రాబాదు — ఆటలు: 2-30, 6-15, 9-30.

నల్లగొండజిల్లాలో పశుసంవర్ధకశాఖసాధించిన ప్రగతి

నల్లగొండ, మే 24

నల్లగొండ జిల్లా పశుసంవర్ధకశాఖ (1962-63 సంవత్సరానికి సంబంధించిన ప్రగతినిసాధించినట్లు తెలుస్తున్నది. ఈ జిల్లాలో 1326 లక్షల పశువులున్నవి. వీటిని అభివృద్ధి చేయుటకై యీ శాఖాధికారులు తగుచర్యలు చేసుకొన్నారు. మేలుజాతి పశువు ఉత్పత్తిగాను ప్రతిజిల్లాలోను ఒకకేంద్రం యేర్పాటు చేయ సంకల్పించారు. నల్లగొండ, సూర్యాపేటలందు కృత్రిమపుష్పోత్పత్తికేంద్రాలు నెలకొల్పబడ్డాయి.

72 ఒంగోలు (పశువులు) గిత్తలు 13 మూర్రాదున్నలు యీ కేంద్రాలకు బహూకరించబడినవి.

తమ ఆర్థిక పరిస్థితులు మెరుగుపడేందుకు కోళ్ళ పెంపకం దోహదం చేయగలదని యీ పాక్షీయులు గుర్తించారు. పెక్కుగ్రామాలలో కోళ్ళ పెంపకం కేంద్రాలు నిర్వహించబడుచున్నవి.

శ్రీ ఆంధ్రరత్న జయంతి

అనంతపురం, మే 24

శ్రీ ఆంధ్రరత్న దుగ్గిరాల గోపాలకృష్ణయ్యగారి 74వజయంతి (ఈజ్యేష్ఠ శుద్ధ చవితి) యీనెల 26వ తేదీన జరిపించవలసినదని గుమ్మడిదల వెంకట సుబ్బారావు విజ్ఞప్తి చేస్తున్నారు. రాష్ట్రపతి డా॥ ఎస్. రాధాకృష్ణ వీరాల రామవరగులో సంకల్పించిన ఆంధ్రరత్న స్మారకనిధికి వెయ్యి రూపాయలు విరాళము నొసంగిరని శ్రీ సుబ్బారావు తమ విజ్ఞప్తిలో పేర్కొన్నారు.

పటేలు—పట్వారీలు, మచ్చుకారీలు పడుచున్న ఇబ్బందులు

[గోలకొండ పత్రిక విలేఖరి]

జోగిపేట, మే 24

అందోలు తాలూకా జోగిపేట తహసీలుకు చెందిన గ్రామ పటేలు, పట్వారీలు, మచ్చుకారువారికి ప్రభుత్వము నుండి మంజూరు అయివచ్చిన బత్తాలు, రాకపోకల చార్జీలు జోగిపేట తహసీలు నుండి లభించనందున పట్టణ బస్సుస్టాండు సమీపములోగల గాంధీపార్కులో పటేలు, పట్వారీలు, మచ్చుకారువారలు ఈ మధ్య సమావేశమైఅందోలు తాలూకా రైతు సంఘ ప్రధానకార్యదర్శి అహ్మదు నవీలానా గారికి నివేదించుకున్నారు. వారు వెంటనే రెవిన్యూశాఖామాత్యులకు, జిల్లా కలెక్టరుకు, డిస్ట్రి కలెక్టరుగారికి టెలిగ్రాములు పంపుతూ, బత్తాలు, రాకపోకల చార్జీలు యివ్వాలి అని కోరినట్లు తెలుస్తున్నది.

వ్యవసాయ చారుల సమావేశము

రాళ్ళగుడిబండా, మే 24

రాళ్ళగుడిబండ తాలూకా మహబూబునగర్ జిల్లా ఆత్మకూరు గ్రామ వ్యవసాయ దారులు శ్రీ యస్. ప్రతాపరెడ్డి అధ్యక్షతన ఆత్యయిక పరిస్థితిని పురస్కరించుకొని అధికోత్పత్తివిషయంలో ఈమధ్యసమావేశము జరుపబడినది. అధిక ఆహారోత్పత్తి, మరియు దేశరక్షణ గురించి శ్రీ యుతులు జి గోవిందారెడ్డి దళపతి గుడిబండ). శ్రీ ఇ. మల్లయ్య దళపతి, (జడ్ చర్ల) ఉపన్యసించిరి. ఈ సమావేశమునకు ఎక్కువసంఖ్యలో గ్రామ వ్యవసాయదారులు- కూలీలు పాల్గొనిరి.

రాంచీ విశ్వవిద్యాలయ డిగ్రీ పరిగణన

హైదరాబాదు, మే 24

రాంచీ విశ్వవిద్యాలయం కార్మిక, సాంఘిక సంక్షేమ విషయాలలో అచ్చే ఎం.ఏ.డిగ్రీని, 1948వ సంవత్సరపు ఫ్యాక్టరీలచట్టం క్రింద ఫ్యాక్టరీల వారిచే సంక్షేమాధికారిగా నియామకానికయి ఈ చట్టం 76-ఎ నిబంధనలోని (2) 1. ఉపనిబంధనక్రింద నిర్దేశించిన అర్హతకు తోడుగా ఒక అర్హతగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గుర్తించింది.

ఉద్యోగుల ప్రభుత్వ భీమా పథకం

వైద్య సౌకర్యాలను పెంపొందించేందుకు చర్యలు

న్యూఢిల్లీ, మే 24

సుప్రీంకోర్టు ప్రభుత్వం ఉద్యోగుల ప్రభుత్వ భీమాపథకాన్ని 1964జనవరి 1వ తేదీనుంచి సోలాపూరుకు కూడా విస్తరింపచేయాలని నిర్ణయించింది.

పశ్చిమబెంగాలుప్రభుత్వము కూడా అదే తేదీనుంచి యీ పథకాన్ని 24 పరగణాలజిల్లాలో బారక్‌పూర్ సబ్ డివిజన్‌కు విస్తరింపచేయతలపెట్టింది.

ఈ పథకం క్రింద ఉద్యోగులకు వైద్య సౌకర్యాలను పెంపొందించేందుకు మధ్యప్రదేశ్‌లో, ఇందోర్‌లోనూ, బొంబాయికిసమీపాన వార్లీలోనూ, ఒరిస్సా రాష్ట్రంలో, చేద్వార్‌లోనూ, పశ్చిమబెంగాలులో దుర్మార్‌హట్టి, బల్లయి, సెరాంపూర్, ఉలుబేరియా, బారాక్పూర్‌లోనూ, ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాదు, సిర్పూరు కాగజ్‌నగరులలోనూ ఆసుపత్రులు నిర్మిస్తున్నారు.

అమృతసర్, ధరంపూరులలో క్షయవ్యాధిగ్రస్తులకు వార్డులు నిర్మిస్తున్నారు. తాంబరం, ఇందోరులలో క్షయఆసుపత్రులు నిర్మిస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో నెల్లిమర్ల, చిట్టివలస, కవాడిగూడా, సిర్పూరుకాగజ్‌నగరులలోను కేరళలో కైవ్లోన్‌లోనూ, రాజస్థాన్‌లో సవాయ్ మధోపూరులలోనూ డిస్పెన్సరీలు నిర్మించడానికి చర్యలు తీసుకుంటున్నారు.

ఇతర రాష్ట్రాలలో మరికొన్ని డిస్పెన్సరీలను నిర్మించడానికి ప్రతిపాదనలూ, ప్లానులూ ఆమోదించబడ్డాయి.

ఇండియా—చైనా సరిహద్దు వివాదం: కాశ్మీరు సమస్య

టి. టి. కె, టైవెన్‌సన్ సమావేశంలో చర్చ

న్యూయార్కు, మే 24

సమితిలోని యు. ఎస్. ప్రతినిధి ఆడ్లాయ్ స్టీవెన్‌సన్‌తో భారత రక్షణ మరియు ఆర్థిక సమన్వయమంత్రి టి.టి. కృష్ణమాచారి నిన్న జరిపిన సమావేశంలో ఇండియా చైనా సరిహద్దు వివాదం కాశ్మీరు సమస్యప్రధానముగా చర్చింపబడినవి. వీరి సమావేశానికి స్టీవెన్‌సన్ యొక్క ఇద్దరు డిప్యూటీలు సమితిలోని యు. ఎస్. ప్రతినిధి వర్గ ప్రధాన రాజకీయ సలహాదారు హాజరయినారు.

తాత్కాలిక నష్టపరిహారం చెల్లింపు

హైదరాబాదు, మే 24

శ్రీకాకుళంజిల్లాలో నోటిపైచేసిన కొన్ని ఎస్టేట్లకు సంబంధించి 1371వ ఫసలీకిగాను చెల్లించవలసిన తాత్కాలిక చెల్లింపులను 1962 సెప్టెంబరు 19వ తేదీన ప్రభుత్వం తరఫున శ్రీకాకుళం ఇ.ఎ.టి. వద్ద తానుడిపాజిటు చేసినట్లు సెటిల్మెంట్సు, సర్వేల్యాండ్ రికార్డుల డైరెక్టరు ప్రకటిస్తున్నారు.

సాయిర్ వద్ద ధర్మల్ విద్యుచ్ఛక్తి కేంద్రం

కాశ్మీరు ముఖ్యమంత్రిచే శంకుస్థాపన

జమ్మూ, మే 24

ఇక్కడికి 73 మైళ్ళ దూరములోగల కాలాకోట్ బొగ్గుగని ప్రాంతములో ఉన్నట్టి సాయిర్ వద్ద ధర్మల్ విద్యుచ్ఛక్తి కేంద్రానికి కాశ్మీరు ముఖ్యమంత్రి బక్షీ గులామ్ మహ్మద్ శంకుస్థాపన చేశారు. రు. 2 1/2కోట్ల ఖర్చుతో నిర్మింపబడుతున్న ఈప్రాజెక్టు 1965లో పూర్తి కాగలదు. దీని లో 225.0 కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేయబడుతుంది. ఒకటిన్నర మైలు పొడవు ఏరియల్ రోప్ వే ద్వారా బుర్రావో బొగ్గుగని ప్రాంతమునుండి సాలీనా లక్ష టన్నులబొగ్గు ఈ విద్యుచ్ఛక్తి ఉత్పాదక కేంద్రానికి సరఫరా చేయబడుతుంది. వచ్చే సంవత్సరాంతం వరకు ఈరోప్ వే తయారు అవుతుంది. ధర్మల్ విద్యుచ్ఛక్తి కేంద్రానికి అవసరమైన యంత్ర సామాగ్రిని యుగోస్లావియా సరఫరా చేస్తుంది. మనదేశం నుండి నలుగురు ఇంజనీర్లు విద్యుచ్ఛక్తి ఉత్పాదనలో శిక్షణ పొందడానికి ఆ దేశానికి పంపబడుతున్నారు.

దాసంతటు అదే పనిచేసే టూత్ బ్రష్

బెర్లిన్, మే 24

దాసంతటు అదే పనిచేసే టూత్ బ్రష్ జర్మన్ మార్కెట్లలో లభిస్తోంది. మెయిన్ జోలోని ఒక కంపెనీ దీనిని తయారు చేసింది. దీనికొక చిన్న పిడి, దాని కొక స్విచ్ ఉంటాయి. మామూలు బ్రష్ వంటి దొకటి ఆ పిడిలో అమర్చి స్విచ్ వేస్తే బ్రష్ దానంతట అదే పళ్ళు శుభ్రపరుస్తుంది. (గ్లోబల్)

అక్కినేని నాగేశ్వరరావుకు అమెరికా ప్రభుత్వ ఆహ్వానం

మద్రాసు, మే 24

అమెరికా ప్రభుత్వం తన విద్యా, సాంస్కృతిక వినిమయ కార్యక్రమం పరంగా పంపిన ఆహ్వానాన్ని పురస్కరించుకొని శ్రీ అక్కినేని నాగేశ్వరరావు త్వరగతో అమెరికా సందర్శించనున్నారు.

అమెరికా ప్రభుత్వము తరఫున రాయబారి జాన్ కెనెత్ గాల్‌బెత్ పంపిన ఈ ఆహ్వానాన్ని మద్రాస్ యు. ఎస్. ఐ. ఎస్. డైరెక్టర్ రెంబో పెడిస్ ఈ రోజున ఆయనకు స్వయముగా అందజేశారు.

శ్రీ నాగేశ్వరరావు అమెరికాలో రెండు నెలల పాటు పర్యటిస్తూ చలనచిత్రం నిర్మాణ పద్ధతులు, నాటకరంగం తిలకిస్తారు. ఈ రంగాల ప్రముఖులను కలుసుకొంటారు.

శ్రీ నాగేశ్వరరావు తన 20 సంవత్సరాల చిత్రకళా జీవితంలో 105 తెలుగు, తమిళ, హిందీ చలన చిత్రాలలో ప్రధాన భూమికలు నిర్వహించి అనేక సన్మాన, సత్కారాలు అందుకొన్నారు.

క్యూబాపై చేయి చేసుకుంటే ఊరుకోం

యు. ఎస్. కు సోవియట్ ప్రధాని కృశ్చేవ్ హెచ్చరిక

మాస్కో, మే 24

యునైటెడ్ స్టేట్సు క్యూబాపై మరేమైనా ప్రయోగాలు చేయదలుస్తే అది నిశ్వాస ఘాతుకం కాగలదని గత సంవత్సరం ఏర్పడిన దానికన్నా తీవ్రమైన ప్రపంచ క్లిష్టతలకు దారి తీయగలదని సోవియట్ ప్రధాని కృశ్చేవ్ హెచ్చరించాడు.

యునైటెడ్ స్టేట్సు ఒప్పందాన్ని పాటించక పోతే రష్యా-క్యూబాకు చేసిన వాగ్దానాలను నిల్లించకతప్పదు. క్యూబా పట్ల రష్యా తన విధుల నిర్వర్తించ గలదు అని కృశ్చేవ్ లెనిన్ స్టేడియంలో 125 వేల రష్యన్‌ల సమక్షంలో చేసిన ప్రసంగంలో హెచ్చరించారు.

వైకుంఠపురం గ్రామ పంచాయతీ అధ్యక్షుని తొలగింపు

హైదరాబాద్, మే 24

గుంటూరు తాలూకా వైకుంఠపురం గ్రామ పంచాయతీ అధ్యక్షుపదవి నుంచి శ్రీ భోగినేని రాఘవయ్యను 1963 మే 30వ తేదీనుంచి తొలగించడానికి గుంటూరు ఆర్.డి.ఓ. ఉత్తర్వు చేశారు.

శ్రీ ఎం. జె. దేశాయి ఢిల్లీ ప్రయాణం

లండన్, మే 24

భారత విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ ఎం. జె. దేశాయి భారత దేశానికి పాశ్చాత్య సైనిక సహాయాన్నిగురించి బ్రిటిష్ ఉన్నతాధికారులతో మూడు దినాలు చర్చలు జరిపిన అనంతరం నిన్న జెనీవామీదుగా ఢిల్లీకి ప్రయాణమయి వెళ్ళారు.

చిత్తూరులో రిక్రూట్మెంటు ఉద్యమం

హైదరాబాద్, మే 24

చేత్తూరులోని ట్రావెలర్స్ బంగళాలో జూన్ 25, 26వ తేదీలలో సైనిక, నౌకాదళాలకురిక్రూట్మెంటు జరుగుతుంది. వీటిలో చేరదలచిన వారు పై తేదీలలో రిక్రూటింగ్ బృందాన్ని కలవవచ్చు.

కేంద్ర స్టేట్ మంత్రి అలగేశన్

హైదరాబాదు, మే 24

కేంద్ర విద్యుచ్ఛక్తి, నీటివనరుల స్టేట్ మంత్రి ఓ. వి. అలగేశన్ మే 26వ తేదీ ఉదయం 9 గంటలకు విమానంలో హైదరాబాదుకు వస్తారు. ఆయన రాజధానిలో లేక్‌వ్యూ అతిథి గృహంలో బసచేస్తారు.

డామన్ మత్స్య పారిశ్రామికుల కుటుంబాలు

సూరత్, మే 24

డామన్‌ను విముక్తపరిచే సందర్భములో తమ గుడిసెల కోల్పోయిన 32 మత్స్య పారిశ్రామికుల కుటుంబాలకు గృహవసతి గ్రాంటుగా రు. 3 లక్షలు ఇవ్వనిర్ణయింపబడినది. తొలుత ఈ మొత్తము అప్పుగా ఇవ్వఉద్దేశింపబడిన డామన్ కలక్టరు వీదవారలకు ఈమత్స్య పారిశ్రామికులకు పై మొత్తాన్ని గ్రాంటు ఇవ్వాలని కేంద్రప్రభుత్వానికి నివేదించారు.

లోకసభ సమావేశం

న్యూఢిల్లీ, మే 24

ఆగస్టు 13వ తేదీనుండి లోకసభ సమావేశం తిరిగి ప్రారంభమవుతుంది.

బల్గేరియాలో పురావస్తు విజ్ఞాన పరిశోధన

సోఫియా, మే 24

బల్గేరియాలో 1963లోనూ, ఆ తరువాతనూ పురావస్తు పరిశోధనా కృషియింకా చాలా జరగవలసివుంది. దేశంలో పలుచోట్ల ద్రవ్యకాలు ఉరపవలసి వుంది,

బల్గేరియన్ శాస్త్రవిజ్ఞానపరిషత్తుకు చెందిన పురావస్తు విజ్ఞాన సంస్థ జెనెరల్ అకాడెమీషియన్ మియతేవ్ 1970 వరకూ చేయబడిన ప్రస్తుత ప్రణాళికల సమీక్షించి యీ దిగువ సమస్యలను పరిశీలించబడతాయని చెప్పేరు.

బల్గేరియాలో మధ్యయుగపుచారిత్రక సాంస్కృతిక పరిస్థితిని విశదీకరించడం, ప్రాచీన సంస్కృతీకరాలపై పరిశోధన, ప్రాచీన స్మారక చిహ్నాల ఆధారంగా బల్గేరియా చరిత్ర పరిశీలించబడుతుంది. సోవియట్ యూనియన్, రుమేనియా, హంగరీ, జర్మనీ, పోలెండుల శాస్త్రవేత్తలు కూడా యీ పరిశోధనలో పాల్గొంటారు.

దీనితో పాటు పురావస్తు విజ్ఞాన సంస్థ చాలా పుస్తకాలను ప్రచురిస్తుంది. నల్లసముద్రతీరాన జరిగిన త్రవ్వకాల గురించి ఈ ఏడాది ఒక గ్రంథం వెలువడుతుంది. "బల్గేరియాలో గ్రీకు శిలాశాసనాలు" అనే గ్రంథం నాల్గవ భాగం త్వరలో వెలువడనున్నది.

వారానికి 4,26,400 టన్నుల ఉక్కు

లండన్, మే 24

బ్రిటన్‌లో ఏప్రిల్‌లో వారానికి 4,26,400 టన్నుల ఉత్పత్తి అయినది. మార్చిలోకంటే కొంచెం తక్కువే అయినా 1962 ఏప్రిల్‌లోకంటే ఈ ఉత్పత్తి నూటికి 4 వంతులు ఎక్కువ. ఈసంవత్సరం మొదటినాలుగునెలలలో వారానికి సగటున 4,18,800 టన్నుల ఉక్కు ఉత్పత్తి అయినది. 1962 లో మొదటి నాలుగునెలల్లో వారానికి సగటున 4,08,500 టన్నుల ఉత్పత్తి అయినది, అంటే యీ సంవత్సరము బ్రిటన్‌లో ఉక్కు ఎక్కువగా ఉత్పత్తి అయ్యే సూచనలున్నవి.

భారత దేశ సైనిక శక్తి

పాకిస్తాన్‌కు ప్రమాదం పెరుగుతున్నదని ప్రసిడెంట్ అయూబ్ ఖాన్

రావల్పిండి, మే 24

భారత దేశం తన సైనిక శక్తిని పెంచుకుటున్నదనుపాకిస్తాన్‌కు ప్రమాదం ముంచుకొస్తున్నదని ప్రసిడెంట్ అయూబ్‌ఖాన్ అన్నాడు.

తనను కలువ వచ్చిన ముస్లిం లీగ్ సభ్యులతో మాట్లాడుతూ భారతదేశం వల్ల పాకిస్తాన్‌కు ప్రమాదం పెరుగుతున్నదన్నారు. ఇండియా తన సైనిక శక్తిని ఐదు నుండి ఆరు రెట్ల వరకు పెంచుకున్నదని ఆరోపించారు.

స్వాధీనంతో అమ్మకం

(1) బర్కత్‌పురాలో మెయిన్ రోడ్‌పైన 3 అంతస్తుల నూతనడిజైన్ బంగ్లా, నల్లా, లైటు, ఫ్లెష్ మున్నగు సౌకర్యములు గలిగి షుమారు 400 చ. గ. వైశాల్యములో గల బంగ్లా రు. 280/- నెల కిరాయవచ్చునది.

(2) హైదర్‌గూడా చౌరస్తాలో ఒక యిల్లు, నల్లా, లైటు ఫ్లెష్ పరిహేను వేల రూపాయలకు గలదు. ఉ॥ 6-0 నుండి 9-0 రాత్రి 6-0 నుండి 9-0 గం॥ మధ్యన సంప్రదించండి.

ఆంధ్రజనత, ఆక్షనీర్స్

సుల్తాన్‌బజార్, 4-2-92.

బడిచానికి రోడ్ హైదరాబాద్:

సెంట్రల్ రైల్వే

నోటీసు

సికింద్రాబాద్ పార్సిల్ ఆఫీసులోని నోటీసు బోర్డుపై ప్రకటించిన జాబితా ప్రకారం, సికింద్రాబాద్ పార్సిల్ ఆఫీసులో ఎవరికీ హక్కులేనివి చెలిపరీకాని పార్సిళ్లు, భారతాధ్యక్షుని తరఫున ఇండియన్ రైల్వే చట్టం 55,56 సెక్షన్ల ప్రకారం 9-6-63 ఆదివారం ఉ: 10-0 గం: బహిరంగ వేలంలో అమ్మబడును. వేలమునకుగల వస్తువుల పరిమాణం, రకం సరైనవని నిరూపించుటకు రైల్వేవారు బాధ్యత వహించరు. మరియు వేలమునకుగల వస్తువుల నిలిపివేయుటకు హక్కుగలిగియున్నారు. వేలమునకుగల వస్తువులను, సికింద్రాబాద్ పార్సిల్ ఆఫీసులో వేలంకు రెండు రోజులముందు తనిఖీ చేసుకోవచ్చును.

రంగూన్ సమీపంలో అగ్నిప్రమాదం

రంగూన్, మే 24

రంగూన్ నివారగు పాంథెన్‌గున్‌లో అగ్నిప్రమాదం జరిగి 500 ఇండ్లు కాలిపోయినవి. దు. 10 లక్షల ఆస్తి నష్టమయింది.

ఈ అగ్ని పరిమాదంవల్ల దాదాపు 2 వేలమంది నిరాశ్రయులయినారు. మంటలలోనుండి ఒక స్త్రీ శేషాన్ని పోలీసులు బయటికి లాగారు.

మధ్యప్రదేశ్‌లో లిఫ్ట్ ఇరిగేషన్

భోపాల్, మే 24

మధ్యప్రదేశ్ ప్రభుత్వం 1963-64 సంవత్సరంలో లిఫ్టుఇరిగేషన్ కార్యక్రమానికు రు. 250 వేల అప్పును మంజూరు చేసింది. ఈరుణంపై సాలీనా ఐదున్నరశాతం వడ్డీ వసూలు చేయబడుతుంది.

సేల్స్ ఆఫీసర్ కార్యాలయం

కో ఆపరేటివ్ సొసైటీస్

సిటీసర్కిల్, హైదరాబాద్- (ఆం. ప్ర.)

(ఓంకార్ భవన్: కాచిగూడ, హైదరాబాద్)

వేలం ప్రకటన

డిక్రీజడ్డీలో: గవర్నమెంట్ ఆఫీసర్: కోఆపరేటివ్ సొసైటీ. వెర్సెస్: ఎస్. ఆర్. మూర్తి జడ్జిమెంట్ బాకీదారు.

పట్టీ అండ్ ఇతర ఖర్చులు మినహాయించి డిక్రీఅయిన పైకం రు: 4876-77.

జడ్జిమెంట్ బాకీదారు యొక్క తాకట్టుపెట్టబడిన యిల్లు దిల్‌సుక్‌నగర్ కాలనీ, మూసారాంబాగ్ నెం: 29 యూనిట్ నెం. 6 సు 27-5-63 సా॥ 4-30 గం॥ వేలం వేయబడును. కొనేవారికి మంచి సదవకాశం వేలం సమయములో ప్రదేశమున ఇంటిని తనిఖీచేసుకోవచ్చును.

నిబంధన

(1) ఎక్కువ పాటదారు వేలం అయిన వెంటనే పాట మొత్తంలో 1/4 వంతు పైకం చెల్లించవలెను. చెక్కులు మొదలగునవి అంగీకరించబడవు.

(2) మిగతా పైకమును వేలం భాయపరచిన తేదీనుండి 30 రోజుల లోపున చెల్లించవలెను. లేనియెడల పాటదారు చెల్లించిన 1/4 వంతుపైకం స్వాధీనపరుచుకోబడును. మరియు రెండవసారి వేలంలో సరైన మొత్తం రానియెడల మొదటిపాటదారు వ్యత్యాసంగల పైకమును ఖర్చులను చెల్లించవలెను పై విషయంలో. ఏదయిన ఎక్కువ పాటవచ్చేయెడల అదనపు పైకం తీసుకొనుటకు హక్కు కలిగియుండడు.

డిప్యూటీ రిజిస్ట్రార్ కో ఆపరేటివ్ సొసైటీస్, సిటీసర్కిల్ హైదరాబాద్ వేలం అమ్మకమును భాయపరచుట లేక రద్దుచేయుటకు హక్కుగలిగియున్నారు. అమ్మకమును భాయపరుచనియెడల పాటదారుచే చెల్లించబడిన 1/4 వంతు డిపాజిట్ పైకం వాపసు యివ్వబడును.

ఉత్తరం: పబ్లిక్ రోడ్ — దక్షిణం ఇంటి నెం: 30-లో

తూర్పు: యూనిట్ నెం: 30 — పడమర బ్లాక్ నెం: 7.

సేల్స్ ఆఫీసర్.

ప్రకటన

ఇంగ్లీషులో జనరల్ నర్సింగ్‌లో శిక్షణకు ప్రవేశముకొఱకు మహిళా అభ్యర్థినుల నుండి నిర్ణీతఫారములలో దరఖాస్తులు 1-7-63 వరకు సూపరింటెండెంట్స్: కింగ్‌జార్జి అస్పత్రి విశాఖపట్నం ఉస్మానియా జనరల్ అస్పత్రి, హైదరాబాద్, గవర్నమెంటు జనరల్ అస్పత్రి, గుంటూరు మరియు గవర్నమెంట్ జనరల్ అస్పత్రి కర్నూల్‌కు వారికి అందజేయవలెను.

డైరెక్టర్ మెడికల్ సర్వీసెస్ (ఆంధ్రప్రదేశ్) హైదరాబాద్‌కు పంపే దరఖాస్తులు పరిశీలించబడవు.

విద్యాయోగ్యతలు :— నర్సుల శిక్షణకు ప్రవేశం కొఱకు కావలసిన కనీస విద్యాయోగ్యతలు: ఎస్. ఎస్. ఎల్. సి. హెచ్. ఎస్. సి. మెట్రిక్యులేషన్ లేక సమానమైన పరీక్షప్యాసయి పూర్తి చేసిన లేక తప్పిన.

నోటు :— 1. విద్యాయోగ్యతలు నిర్ణీత స్థాయి నుండి వినాయింపు యివ్వబడదు.

2. ఉన్నతవిద్యాయోగ్యతలు గల వారికి ప్రాధాన్యం యివ్వబడును.

3. ఆంధ్రప్రదేశ్ నుండి వచ్చే అభ్యర్థినులకు ప్రాధాన్యత.

అభ్యర్థినులు: శిక్షణలో ప్రవేశముపొందే సమయమునకు 17 సం॥ కంటె తక్కువ 30 సం॥ కంటె ఎక్కువ వయస్సు వుండకూడదు.

నోటు :— అవివాహితులు, విత్తంతువులు, అనాథలు దరఖాస్తుచేయవచ్చును.

ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన అభ్యర్థినులకు ప్రాధాన్యత.

నిర్ణీత దరఖాస్తు ఫారములు, ప్రాస్పెక్టసులను పైన పేర్కొనబడిన శిక్షణ ఇన్‌స్టిట్యూట్ల అధికార్ల నుండి పొందవచ్చును. నిర్ణీతఫారములకై పంపే దరఖాస్తులలో, వయస్సు, విద్యాయోగ్యతలు, పేర్కొని, స్వంత అడ్రసు గల కవరు తగిన స్టాంపులతో (25 న. పై.) కవరుసైజు 4"×10" జతపరుచవలెను. నిర్ణీత దరఖాస్తు ఫారమునకు మరియు ప్రాస్పెక్టసుల ఖరీదు 0-25 న. పై. మెడికల్ XXVII-జె-మిస్ లేనియన్ క్రింద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వపు పద్దుకు ఏ ప్రభుత్వ ట్రెజరీలోనైనా చెల్లించి చలాన్ రసీదును రిక్విజేషనులవెంట జతపరుచవలెను. దరఖాస్తు ఫారములకొఱకు రిక్విజేషనులవెంట చలాన్ రసీదులు పనియెడల దరఖాస్తులకు పంపే రిక్విజేషనులు పూర్తిగా నిరాకరించబడును.

కోరబడిన సర్టిఫికెట్లతో దరఖాస్తులను అభ్యర్థినులు ఎక్కడ శిక్షణ పొందదలచేయెడల అక్కడి శిక్షణ ఇన్‌స్టిట్యూట్స్‌కు సంబంధించిన అధికార్లకు అందజేయవలెను.

డాక్టర్ ఎ. టి. ఎమ్. ఎ. ఖాదర్

డైరెక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్.

సెంట్రల్ రైల్వే-టెండర్ నోటీసు

దిగువ నుదాహరించిన పనులకు పర్సంటేజ్ పద్ధతులపైన నిర్ణీత ఫారములలో 15-6-1963 మధ్యాహ్నం 13-0 గం॥ వరకు అందునట్లు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

| పన